Reg. No. 757.

అభినవసరస్వతి

మాసపత్రిక

అష్టావధాని ... రామశాస్త్రిచే
... చున్నది.

గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా, జానపాడు.

సంపుటము 9 | 1917సం॥ జనవరి ఫిబ్రవరి | సంచిక 1,2

విషయములు

1. స్వవిషయము.
2. కృతివిమర్శనము. } పత్రికాధిపతి.
3. స్వర్ణకారవ్యవహారము.
4. శుద్ధాంధ్రభారతసంగ్రహచరిత్ర - రాయవరపు గవర్రాజు;
5. వర్ణవ్యవస్థ { శివపురపు వీరభద్రపాకయాజి / చిరువుల అప్పయ్యశాస్త్రి.
6. కన్యావిక్రయము - వెంకటశివకవులు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	రు 10 0 0	చందాదారులకు	2 0 0

చంద్రికాముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur.
and published by ... the Editor Ashtavadhani
...ma Sastry.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురుపుష్పగిరిస్వాములవారు

2 రాజా బెల్లపుకొండలరాఘవేంద్రరావు బహద్దూర్,
జాగిరిదారుగారు, నవాబుపేట.

పోషకులు.

1 పాములపాటి సుబ్బయ్యగారు [illegible] లేజిమ్యున్సు, నిడుబ్రోలు.

2 రాజానారయప్పారావు సింహాద్రిఅప్పారావు బహదరు
బమీాందారులు, నూజివీడు.

3 రామసింగుగారు నెల్లుట్ల షాపురపు సంస్థానముమేనేజరు నెల్లుట్ల.

5 రాజా వాసిరెడ్డిచంద్రిమౌళీశ్వరప్రసాదు బహదరుమన్నె సుల్తాన్
జమీాందారుగారు, ముక్త్యాల.

6 అల్లాడి లక్ష్మణరావుగారు కరణము జంగపల్లి.

8 తాడేపల్లి లక్ష్మీనరసింహారావుగారు మక్తాదారు చోల్లేరు.

9 అనంతరెడ్డి దేశాయిగారు పోతారెడ్డిపేట.

సహాయులు.

1 [illegible] నరసింహారావుగారు, కరణం, మోజంపాడు.

2 చిప్పగుల అప్పయ్యశాస్త్రిగారు, సికిందాబాదా

3 వెలుగూరి పిచ్చయ్యగారు కొదమగుండ్ల

4 కావుమూరు హనుమయ్యగారు నర్సారావుపేట.

5 బాకరాజు పరాంకుశరావుదేశముఖుగారు, యాదవరము.

6 పిల్లలమర్రి సోము రాజులుగారు, తహాసీలుదారు నరసారావుపేట.

7 [illegible] రామయ్యగారు, చింతపల్లిదొరసాని సంస్థానం గుంటూరు.

8 వెంకట నారసింహారెడ్డి దేశముఖుగారు-మిడిదొడ్డి.

9 [illegible] శేషారావు దేశముఖుగారు, వల్లబల్లి.

10 హోటీలు వెంకటరామారావుగారు వకీలు సిరిసిళ్ళ.

11 నరసింహారెడ్డి దేశాయిగారు, కాపరబాద.

12 పరాంకుశం శేషాచార్యులుగారు యాదగిరి.

13 తూము నరసింహారావుగారు కట్టెంపూడి

14 టేకుమళ్ళ గోపాలరావుగారు, కరణం, అమీనపురం

15 ఉల్లగంటిపీరరాఘవరావుగారు, ముక్తాదా[illegible]

16 వీరకాయల రామారావు దేశముఖుగారు రాయగిరి.

17 తోర్లకొండ హనుమంతరెడ్డిగారు పోలంపల్లి రావేర్ దారు, [illegible]

18 శివపురపు వీరభద్రపాకయాజిగారు, సికింద్రాబాదా.

19 శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు తహశీలుదారు జగిత్యాల.

అభినవసరస్వతి

సంపుటము 9	జానపాడు పుష్య మాఘమాసములు.	సంచిక 1,2

స్వవిషయము.

మిత్రులారా!

మిత్ర మాపత్సు జానీయా త్తను న్యాయమున ననుసరించి మీమిత్రత్వములిప్పుడుకదా సార్థకములు గావలయును. పత్రిక ప్రారంభించిన రెండవయేటనే నాకుఁ బుత్రుఁడుదయించి రెండువత్సరముల పర్యంతము తనమీఁది జీవితాశవదలఁదగినన్ని రోగములతో మమ్మనఃప్రీతి వంతిగాఁ జేయుచున్నను నటులైనమితోత్సాహమున కాకారణమై యలరారుచుండినందున మధ్యమధ్యవచ్చిన తన్మాతృగర్భత్రయపాతా ద్యనేకకష్టముల కాలవాలమునయ్యును నీద్వైమాస్యముగఁ బ్రతిసంచికం బ్రకటించుచు నీపత్రికను నెనిమిదిసంవత్సరములదనుక నీడ్చుకొనివచ్చితి. ఎవఁడు వంశోద్ధారకుఁడని మురియుచుంటినో యెవఁడు కుశాగ్రబుద్ధియని పెద్దపండితులచేతనే పేర్కొనఁబడుచుండెనో యెవని తెలివితేటలు నాకు క్షణక్షణసంతోషదాయకములయ్యెనో యెవఁడు పిత్రుకాళికంతటికి నత్యంతప్రీతిపాత్రమగుచుండెనో యట్టి నాబహిఃప్రాణము నాసుగుణగాశి నాముద్దులకొమరుఁడు నేను సమస్తమునఁగూడ లేనిసమయమున ననివార్యవ్యాధి పీడితుఁడై యాస్పత్రికిఁగొంపోవ మార్గముననే మరణించి నాకడుపున మంటఁబెట్టిపోవుటంజేసి నే నెంతఘోరదుఃఖాంబుధిం గూలియున్నది మీకెల్లరకుం దెలియనివిషయముకాదు. నాకున్న యత్కించిజ్జ్ఞానముతో నీమానసికవ్యథ నెంతగా నపనయింపఁదలఁచుకొనుచున్నను «పుత్రదుఃఖం నిరంతరం» మ్మనుసన్మునివాక్యమే సార్థకపఱచుచు రక్తంతరయేని వినాశముం బొందదయ్యె. కుపుత్రమరణమునకే కృశించిపోవుజనులు వేనవేలుండ సత్పుత్రమరణమునకు సంతాపమందుట నాతలనే యుండలేదు. శ్లో॥ అపుత్రతా మహాద్దుఃఖం మహద్దుఃఖం కుపుత్రతా। ద్వాభ్యామపిమహద్దుఃఖం సత్పుత్రమరణంసుత! యను మృకండుమరుద్వతులవాక్య మేలవ్యర్థమగును? ఈవృద్ధదుఃఖాంబుధి నిమగ్నుఁడగుటనే యేస్నేహితులపాలికిని నేగుదెంచుట కసమర్థుఁడనై కూపకూర్మమువలె నింటనే పడియుండవలసివచ్చె- ఇదికదా మీరునాకుఁదోడుపడఁగలసినసమయము. సకలధర్మవేత్తలగు కొల్లాపుర సంస్థానపండితులు వెల్లాల సదాశివశాస్త్రిగారిట్లనికదా తమప్రభువులచే నేఁబదిరూపాయలు పంపఁజేసిరి. అటులనే మీమీచందాలను మీరేపంపి పత్రికం గొంతకాలము బ్రతికించుడు. లేదా పంపినవీపీలనైనఁ బరిగ్రహించుఁడు, ఉభయధాకూడనన్ను మీ రాదరింపనినాఁడు పుత్రదుఃఖముతోపాటు పత్రికాపుత్రికాదుఃఖమునకుఁగూడ బాధ్యుఁడఁగావలసివచ్చును. నేనా యిట్టిదుఃఖముతో నిలువెడలలేకుంటిని. పత్రికయా జరుగవలసియుండె. కాకితమునకా కఱవయ్యె. కాకితపువెలయా మువ్వడిపెరిగె, ముద్రాక్షరశాలాధికారులా మేటరుపంపిన మూఁడునెలలకేని పత్రికను ముద్రించియీయరైరి. వారిని దొందరపెట్టుటకా బాకీపడియుంటిమి. చందాలా సరిగఁబంపరైతిరి. కార్య

ములా ద్రవ్యసాధ్యములు. కావున దయయుంచి పత్రికాపరిపాలనమున నొకింత నాకుఁ బ్రోత్సాహ మొసంగుఁడు. వీపీలు చేసినను మీమీయశ్రద్ధవలననో పోష్టుప్యూనుల యకృత్యమువలననో సగము తిరిగియే వచ్చెడిని. కొందఱు వీపీచేయనే తగకయుందురు. కావున మీరలే మీమీచందాలనంపి పత్రికం గొంతకాలము నిల్పుటకై ప్రార్థితులు.

కృతివిమర్శము.

సుభద్రాకల్యాణము— ఇది యష్టావధానులును దిరుపతి వెంకటేశ్వరకవుల శిష్యులును శికింద్రాబాదునగరవాస్తవ్యులును నగు ముదిగొండ నాగవీరేశ్వరశాస్త్రిగారిచే రచింపఁబడిన యొక నాటకము. ఇందలి యితివృత్తమును గ్రంథనామమే వ్యక్తీకరించుచున్నదికదా? కవిత్వము రసవంతమును సలక్షణమును బ్రౌఢమును నై యలరారుచు శ్రీతిరుపతి వెంకటేశ్వరకవీశ్వర శిష్యత్వముఁ సార్థకపఱచుచున్నయది. వీరరససంకీర్ణంబును శృంగారరసబంధురంబును నగు నీ రూపకము విద్వాంసులకు విశేషసంతోషదాయకమై యాలంకారికుల కత్యంత హృదయరంజకంబై కవీంద్రులకుఁ గడుమనోహరంబై ప్రదర్శకులకుఁ బఠనసులభంబై చూపరులకు సులభవేద్యంబై హృద్యంబై యుండెననుట స్వభావోక్తిగాని యతిశయోక్తిగాదు. ఇందుఁ బ్రాతర్మధ్యాహ్నసాయంకాలములును సూర్యచంద్రోదయాస్తమయములును జక్కఁగా వర్ణింపఁబడియున్నయవి. ఇందలి ప్రధానస్థితి యుక్తవరాన్వేషణము. తదనుగుణముగా వరశుల్కములును గన్యావిక్రయములును నతిబాల్యవివాహములును విధవావివాహములును విక్రీతకన్యావివాహములును వినిందింపఁబడియున్నయవి. తాళలయస్వరోపేతంబుగఁ బాడుకొనుటకు యోగ్యమగురీతిఁ జిత్రచిత్రవృత్తంబు లిందుఁ బెక్కుగాన వచ్చెడిని.

దీనివెల 0-10-0. వలయువారు సికింద్రాబాదులోని జనరల్ బజారునందుండు చలువాది కోటిలింగము కంపెనీకి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

శ్రీ సోమేశ్వరాయనమః

స్వర్ణకారవ్యవహారము.

చతుర్థభాగము

క॥ రంగపతి! రంగనాయక! రంగేశ్వర! రంగధామ! రంగనివాసా!
రంగ! యనువారిపాపము| కంగారై పోవుగాక కస్తురిరంగా!
(కస్తురిరంగశతకము)

మ॥ అల మన్నార్కుడికీయఁ జేసినవ్యయం బర్పింపనేఁబడ్డ బా
ములకుం జింతిలి కొన్ని రూపికలఁ దా మూర్ఖారముల్ పంపె న
ప్పల నవ్వారికి లాభిచంద్రముఁడు సుబ్రహ్మణ్యశాస్త్రుల్, తదం
ఘ్రులకున్ మ్రొక్కి యుపక్రమింతు సకల దీర్పుల్గలు నిర్భాగముల్

క॥ మాస్వతయంబుదనుక | జేసిమదిన్ యోజనంబు సిద్ధాంతితమై
* భాసిలుస్వాభిప్రాయము| వ్రాసెన్ మున్సిఫుగారు వరుసన్ గనుఁడీ

---

* గుంటూరు రడిషనల్ డిస్ట్రిక్టుమున్సిఫుకోర్టులో

మహా రాజరాజశ్రీ కనకపల్లి రంగనాయకులునాయఁడు గారు, బియేబియల్

అడిషనల్ డిస్ట్రిక్టుమున్సిఫు

1912 సంవత్సరము మార్చి **30**వ తేది శనివారము

అ॥ సెం **26** వు **1911**

జానపాటి పట్టాభిరామశాస్త్రిగారు:— వాది

1 వోలేటి లక్ష్మయ్య 2 నందిగామ కాళీపతి 3 సిరిపురపు భీమాపతి 4 నందిగామ చినబ్రహ్మము 5 జొజ్జూరి మల్లయ్య, } ప్రతివాదులు

1912 వ సం॥ **20** వ ఫిబ్రవరి మంగళవారమున వాదితరపుప్లీడరులగు మహా రాజశ్రీ రంగావఝ్ఝుల హనుమయ్య కాకాని పుండరీకాక్షుఁడు గార్లయొక్కయు **2, 3, 4, 5** ప్రతివాదులప్లీడరులగు, ఉన్నవ లక్ష్మీనారాయణ, వి. అంకమ్మనాయఁడు, జే. డి. సామ్యూయల్ గార్లయొక్కయు సమక్షమున నీదావా హియరింగునకు రాఁబడుటయు నది మొదలుకొని యాలోచననిమిత్తముంచి యీనాఁడీ దీర్పు చెప్పఁబడినది.

వ్యవహారమధ్యమున 1 ప్రతివాది చచ్చిపోయినాఁడు.

కం॥ ఈతీరుపునంగలిగిన। నీతులకుం జాలవరకు నిగ్గెనజవా
బే తానిడియెఁ జడ్జియు। జూతురుగా కందముందు సుజ్ఞజనంబుల్

జడ్జిమెంటు.

(1) పోలేరమ్మ పాతపాటమ్మల యాలయములలోఁ బ్రాణప్రతిష్ఠ చేయుటకధికారము తనకును దనకులపు బ్రాహ్మణులకునే కలదనియుఁ బ్రతివాదులకును దద్వర్గపు వారికిని లేదనియు నిర్ధారణ చేయుటకును బ్రతివాదులుగాని తత్సంఘము వారుగాని యిఁకమీఁదటఁ బ్రాణప్రతిష్ఠగాని మఱి యేవిధమయిన సంస్కారము గాని చేయకుండ నుత్తరువిచ్చుటకును దిరిగి వాదిసంఘపు బ్రాహ్మణులు ప్రతిష్ఠచేయుటకుఁ గావలసిన రు 190లు ప్రతివాదులనుండి తమకిప్పించుటకును వాదిచే నీదావా తేఁబడినది.

(2) వాది బ్రాహ్మణుఁడై తద్బ్రాహ్మణులకు మట్టుకే యాగుళ్లలో విగ్రహప్రతిష్ఠ చేయుట కధికారము కలిగియుండి యీ దావాకుఁ బూర్వము నాలుగు సంవత్సరముల నాఁడు వాదియు నితర బ్రాహ్మణులును వైశ్యుల సాహాయ్యముతో జావపాటిలో నదివఱకుండిన విగ్రహములు ప్రాతవై పూజానర్హతను బొందియుండినందువలనఁ దిరిగి ప్రతిష్ఠించియుండఁగా సంకీర్ణ సంకరులగుటచే యాజనకర్మములోఁ జేరిన ప్రతిష్ఠ చేయుట కధికారములేని ప్రతివాదులు 1906 వ సం॥ జూలై 22వ తారీఖున శూద్రులతోట్పాటుతో సంప్రోక్షణమును వంకపెట్టుకొని విగ్రహముల నంటుపఱచి యుత్తములైన మూడుజాతుల వారికిని బూజానర్హములఁ జేయుటమూలమున వాదికిని నుత్తములైన మూడుజాతులవారికిని బ్రస్తుతపు విగ్రహములఁ దోసివేసి పునఃప్రతిష్ఠ చేయవలసినంత యవసరము గలిగి యందులకు రు 190 లు కర్చుపెట్టవలసివచ్చి యాజరిగినపని ప్రతివాదుల తొంటెతనము వలనగనుక వారా సొమ్మియవలసియుండుటయు వాదియుఁ దత్సంఘములోని యితర బ్రాహ్మణులును బునఃప్రతిష్ఠ చేసిన తర్వాతఁ బ్రతివాదులు మరల నపవిత్రపఱుపకుండు రీతి నొక యుత్తరువు కూడ నవసరమయి యుండుటయు నీదావా తెచ్చుటకుఁ గారణములుగాఁ జూపబడినవి.

(3) వాదితోపాటి గ్రామములోని బ్రాహ్మణులందఱు నీప్రతిష్ఠవిషయమయి యిష్టములేనివారు కారు కావున వారందఱి పక్షమున నీయన యొక్కఁడే దావా తెచ్చుటకు వీలులేదనియు నీరెండు గ్రామదేవతల బ్రాహ్మణులకుఁ బూజానర్హములఁ జేయవలెనని కాక విగ్రహములు ప్రాతవై పూర్తిగా శిథిలములైనందువలన

ఆ॥ ఆయన వదలినవిషయము
లాయాభాగములఁ గొన్ని యలరెఁషుఁగానన్
న్యాయస్మృతిననుసరించుచుఁ
జేయవలె విమర్శము మనచే నగుదనుకన్ 4

చం॥ శిలలు పురాతనంబులయి చేడ్పడియుండఁగ నూతనంబులన్
నిలిపితి మంతెకాని కనువిష్టఁ బ్రతిష్ఠయొనర్ప లేదటం
చల ప్రతివాదులందఱును నాన్సరులోన లిఖింపఁజేసియున్
నలిపినటుల్ ప్రతిష్ఠ తమ సాక్షులచేఁ బలికించిరయ్యెడన్ 5

* మేము నూతన విగ్రహముల స్థాపించినారమే కాని ప్రతిష్ఠ చేయలేదనియు మేము యోజనములోఁ జేరిన ప్రతిష్ఠాదికర్మలు చేయుట కర్తవ్యమనియు నిప్పుడు తిరిగి ప్రతిష్ఠ చేయవలసిన యవసరమే లేదనియుఁ బ్రతిష్ఠ చేసినను దావా మొత్తము చాల నెక్కువగనున్నదనియు వాది యేవిధమైన పరిహారమునకు నర్హుఁడు కాఁడనియుఁ బ్రతివాదులు పోరాడుచున్నారు.

(4) వాది ప్రాతసివిల్ ప్రొసీజరుకోడు 30 వ సెక్షనుప్రకారము దావా తెచ్చుట కుత్తరువునిమిత్తము పిటీషనిచ్చినాఁడు-అది నర్సారావుపేట డిస్ట్రిక్టుమున్సిఫుగారు కొట్టివేసిరి-ఈకోర్టునకు ట్రాన్స్ఫరైనతర్వాతఁ బ్రతివాదులు ముందుగా నిల్వనేరదను దానినిగుఱించి "యీప్రస్తుతపుదావా యొకటవయార్డరు 8 వ రూలుప్రకారము కోర్టువారి యుత్తరవులేకుండ నిల్వదగినదేనా?" యను సారాంశ మెత్తుకొనిరి-మఱినాఁడీసారాంశమునుగూర్చి కొంతవఱకు వాదింపఁబడినతర్వాత వాది సంఘముతరఫున దావా తెచ్చుట కుత్తర్వునుగోరుచు 1 వ యార్డరు 8 వ రూలుప్రకారము పిటీషను పెట్టినాఁడు. 1911 వ సం॥ అగష్టు 28 వ తారీఖున నీయబడిన యుత్తరువులోని కారణములనుబట్టి యది కొట్టివేయఁబడియె-అదినముననే వాది తనయొక్కనిచేతనే ప్లెయింటు దాఖలుచేయఁబడినట్లు సవరింపవలసినదని మఱియొకపిటీషను పెట్టెను-1911 వ సం॥ అగష్టు 31 వ తేది యుత్తరువులోని కారణములనుబట్టి యాప్లెయింటు సవరింపఁబడియె-నర్సారావుపేట డిస్ట్రిక్టుమున్సిఫుగారేర్పాటుచేసిన మొదటిసారాంశము మార్పునుబొందింపఁబడియె-విచారణకున్న సారాంశములు,

ఉ॥ ఇంతటిభేదముండినను నించుకయేనది యెత్తుకోక యు
త్యంతము వారివాదముల నాత్మను నమ్ముట యెట్టికర్జమో
సుంత వివేకమున్న మనుజుల్ గుఱుతింపకపోవ, రింతకే
యింతయబద్ధమున్న నిఁక నెంతగనుండెడి హ్యాజ్యమంతటన్॥ 6

---

(1) ఈదావాగుళ్ళలో వాదికులను వారుమాత్రమే ప్రతిష్ఠచేయుటకధికారము కలిగియున్నారా?

(2) ప్రతివాదులు 1906వ సంవత్సరములోఁ బ్రతిష్ఠచేయుటమూలమున నపవిత్రకార్యముచేసినారా?

(3) వాది తానుగోరిన యుత్తరువునకును నష్టమునకును నర్హుఁడేనా?

(5) వాదిపక్షమున 14 మందియుఁ బ్రతివాదులపక్షమున 17 మందియు విచారింపఁబడిరి. విచారింపఁబడినయంశముల ఋజావుచేయుటకై సంస్కృతగ్రంథములు ప్రమాణములుగా నీయఁబడినవి. అవి క్రిందఁ జెప్పఁబడును. ఈదావా తీర్మానము కాకముందే మొదటిప్రతివాది కాలధర్మము నొందెను. వాది తక్కినప్రతివాదులమీఁద మాత్రము చర్యజరిపినాఁడు.

(6) మొదటిసారాంశము—ఈసారాంశములోని ముఖ్యాంశములమాత్రమే చెప్పినబాగుగా నుండెడిని. ప్రతివాదులు విగ్రహములఁ దాఁకినందువల్ల నపవిత్రములై బ్రాహ్మణులకుఁ బూజానర్హములైనవని తిరిగి పవిత్రములఁ జేయుటకుఁగాను వాది యొక్కఁడే సొంతహోదాతో నీదావా నడపినాఁడు. తాను విగ్రహములఁ బరిశుద్ధములఁగాను బూజార్హములఁగాను జేయు నధికారముగల హైందవసంఘములో నొకఁడైనందువలన నిపుడు తననిమిత్తమును దక్కిన బ్రాహ్మణవైశ్యాదులనిమిత్తమును జాల ధనమువ్యయపడిచేయు ప్రతిష్ఠ వ్యర్థమగును గావునఁ బ్రతివాదులు విగ్రహముల ముట్టుకొనుటచే నంటుపడినట్లు నిర్ధారణచేయవలసినదనియు నందువలననే పునఃప్రతిష్ఠఁ గావలసినద్రవ్యము వారివలన నిప్పింపవలసినదనియు వారు మరల గుళ్ళలో సంబంధః కలుగఁజేసికొనకుండులాగున నాజ్ఞాపింపవలసినదనియు వాది చెప్పెను. ఆయన బ్రాహ్మణుఁడననియు బ్రాహ్మణులకుమాత్రమే ప్రతిష్ఠాధికారము కలదనియు సంకీర్ణస్వరులైనప్రతివాదులకు మతగ్రంథములుచెప్పెడిప్రకారము గుళ్ళలోఁ బ్రతిష్ఠచేటకధికారము లేదనియు వారు తాఁకినమాత్రాననైలసో, వర్హము నక్రమముగాను నశాస్త్రీయముగాను వారు ప్రతిష్ఠచేయుటవల

ప్రస్తుతపువిగ్రహము లపూజ్యము లైనవనియుఁ బునఃప్రతిష్ఠకు వ్యయములనిప్పించుచుఁ దాను బూజచేయునట్లు చేయవలసినదనియుఁ బ్రతివాదు లందులో సంబంధము కలుగఁజేసికొనకుండ నాజ్ఞాపింపవలసినదనియుఁ జెప్పుకొనును.

(7) ప్రతివాదులు ప్రస్తుతపు విగ్రహములఁ బ్రతిష్ఠించినామని యొప్పుకొనుచు హైందవులందఱికిని బూజ్యములగుటకై విగ్రహములఁ బ్రతిష్ఠించు నధికారము తమకున్నదనియు సంకీర్ణసంకరులము కామనియు నందువలన మైలపోఁకకునికిఁ బునఃప్రతిష్ఠ యనవసరమనియు వాదించుచున్నారు.

(8) వాదిచెప్పెడిరీతిని ప్రతివాదులు ప్రతిష్ఠాధికారములేనికులమువారై వారు తాఁకినమాత్రమున దేవతాశిల లపవిత్రములయ్యెడినో నీగుళ్లలోనిశిల లపూజ్యములైనవని యాయన యాక్షేపించుట యుక్తమే. అప్పు డెవరికయినఁ గైన నేమితిరిగిప్రతిష్ఠ చేయఁదలచినచోఁ బ్రతివాదులు మరల నాదేవతాశిలల నపవిత్రములఁ జేయకుండులాగున నాజ్ఞను బొందుట కర్హుఁడు. ఈసారాంశములో మనము విచారింపవలసినది ప్రస్తుతపువిగ్రహములు పూజార్హములైనవా యను నంశము.

(9) ఈసారాంశముక్రింద నాలోచింపవలసిన యంశములు

(ఎ) గ్రామదేవతలైన పోలేరమ్మ పాతపాటమ్మలు హైందవులందఱికిని బూజ్యములగురీతిని స్థాపించు నధికారముగలవారే కులమువారు?

(బి) ఆకులమునకు హైందవులందఱును సామాన్యముగా వ్యవహరించుకొను పేరు చాలునా? లేక ప్రతిష్ఠచేయుటకుఁగా వాకులమువారి కితరగుణము లేమైన నుండవలయునా?

(సి) ప్రతివాదు లట్టికులమునకుఁ జేరియుండలేదా? వారియందుఁ బ్రతిష్ఠచేయుటకుఁదగినగుణములు లేవా?

హైందవులకుఁ బ్రమాణము లైనసంస్కృతగ్రంథములఁ జూచియీ ప్రశ్నలకు జవాబు చెప్పవలసియుండును. పార్టీలు తెచ్చినగ్రంథములు లోకాచారమునకును యుక్తిశాస్త్రమునకును విరుద్ధములుగానున్నప్పటికి హైందవసిద్ధాంతమునకు విరుద్ధముగానుండనంత వఱకు నేను వాని ననుసరించితీరవలయును. ఆగ్రంథములకుఁ బరస్పరవిరోధముకలిగిన [illegible]దుమాత్రము మతసంబంధమని వారివారి నమ్మకములకే విడిచిపెట్టవలసినప్పటికిఁ గేవల [illegible]తువాదములకే సంబంధపెట్టుటకంటె నాకున్న [illegible]ంచిజ్ఞానముతో రెంటిలో [illegible] సమంజసమైనదానినే తీసికొనవలసియుండును. పాశ్చాత్యులతోఁ [illegible] యుక్తిశాస్త్రి

* తే॥ బ్రాహ్మణుండని పేర్కొనంబడెడిపదము
యాజనమె వృత్తిగాఁగల యార్యజనులఁ
దెలియఁజేయు నటంచని తెలియ కెవ్వ
రొప్పికొనిరో రికార్డునం దుండ దెచట॥ 7

కం॥ జీవికయగు బ్రాహ్మణునకు। భావింపగ యాజనంబు, పదమునకర్థం
బావిధమునఁ జెప్పంజన। రేవారు నొకింత జ్ఞానమే యుండినచోన్॥ 8

నుగుణ్యముగా న్యాయమును బరిశీలింపవలసిన హిందూదేశములోని న్యాయసభలకుఁ శాస్త్రీలు వచ్చినప్పుడు వారి నమ్మకముల ప్రకారము పోవుటకు వీలులేదు మతవిషయములోఁ దర్కముపయోగించుటకు వీలులేదని యొకప్లీడరు చెప్పినట్లు నాకు జ్ఞాపకమున్నదికాని యైనను న్యాయకర్తకు యుక్తియుక్తమగునా కాదాయని విచారించుట ముఖ్యగుణము గనుక నాగుణమును నేను నిల్పుకొందును.

(10) మతగ్రంథములను వానివాని తారతమ్యానుసారము తరగతులుగా నేర్పఱచుట యావసరము. 1 శ్రుతులు. 2 స్మృతులు. 3 పురాణములు. 4 ఇతిహాసములు. వీనిలోఁ బరస్పరభేదముకలిగినప్పుడు క్రిందితరగతి పైతరగతికి లోఁబడియుండవలె.

(11) మతసంబంధములైన పనులు బ్రాహ్మణులు చేయవలెననియు నవిషట్కర్మలనియు నవి యాచరించుటకు బ్రాహ్మణులకుమట్టుకే యధికారముకలదనియు వాది చెప్పుచున్నాఁడు. ఆయాఱుకర్మలలో నొకటి యాజనము. యాజనమనఁగా విగ్రహములస్థాపన చేసి మనుష్యులయొక్క ప్రార్థనలకుఁబ్రీతికారము చేయుటకై ప్రాణము పోయుటయై యున్నయది. ఈప్రతిష్ఠ యెవరుచేయవలసినదియు నేవిధముగాఁ జేయవలసినదియు నాగమములలోఁ బూర్తిగాఁ జెప్పఁబడియున్నదని ప్రతివాదులు చెప్పుచున్నారు. అదికూడ యాజనములోనిభాగమే యైయున్నది. యాజనాధికారముగలవారు ప్రతిష్ఠాధికారముకూడఁ గలవారైయున్నారు. ఏయాగమములు ప్రస్తుతోపయోగములో వేనిఁ ప్రమాణములుగాఁ దీసికొనవలయునో యందువిషయమై వాదిప్రతివాదులు భిన్నాభిప్రాయులై యున్నవారు. ప్రస్తుతము విచారింపవలసినవిషయము యాజనకర్మ మేకులమువారు చేయవలెనను నది.

* (12) బ్రాహ్మణశబ్దము యాజనమేవృత్తిగాఁగలవారిని దెలియఁజేయునని పార్టీ లొప్పుకొనుచున్నవారు. బ్రాహ్మణశబ్ద మెవరియందు సార్థకమగునో యది తేల్చుటమాత్రము కష్టము. మను ధర్మశాస్త్రములో బ్రాహ్మణేతరుల కెవరికిని

§ తే॥ బ్రహ్మకులమునందుఁ బ్రభవమందిన వాఁడు
బ్రహ్మమందు నిష్ఠఁబరగు వాఁడు
బ్రాహ్మణుఁడనంగఁబడునంచు నమరంపు
వ్యాఖ్య తెలియఁజేయు నరయుఁడందు॥ 9

తే॥ చాల దిదికూడ బ్రాహ్మణశబ్దమునకు
బాగుగా నర్థముం దెల్పఁ బ్రాజ్ఞులార!
కాంచుఁడొక మాట మరల నీగ్రంథమందె
మీఁదు బ్రాహ్మణశబ్దవిచార మీఁదు॥ 10

యాజనకర్మాధికారము లేదని చెప్పఁబడియున్నది. వాది తాను బ్రాహ్మణుఁడననియుఁ బ్రతివాదులు కారనియుఁ జెప్పుచున్నాఁడు. ప్రతిష్ఠాధికారముకలవారని ధర్మశాస్త్రములలోఁ జెప్పఁబడిన బ్రాహ్మణు లెవరని చెప్పవలె?

(13) బ్రాహ్మణశబ్దము తనకులమువారికే వర్తించుననియుఁ దానును దనకులమువారు మాత్రమే బ్రాహ్మణులనియు మనుధర్మశాస్త్రమందుఁ జెప్పబడిన బ్రాహ్మణులు తమరేయనియుఁ గాకపోయినచోఁ దమపూర్వులు బ్రాహ్మణశబ్దముచే వ్యవహరింపఁబడరనియుఁ బ్రతివాదులు బ్రాహ్మణులుగా వ్యవహరింపఁబడక మఱియొకరీతి వ్యవహరింపఁబడుచున్నందున వారిని బ్రాహ్మణులఁగా నెంచుటకు వీలులేదనియు వాది చెప్పెడిని. మనుష్యుఁడు తాను వ్యవహరింపఁబడుదానినిబట్టి గాక తన నిజస్థితినిబట్టి విచారింపఁబడవలసియుండును గావున వాది సామాన్యముగా బ్రాహ్మణుఁడుగా వ్యవహరింపఁబడినను వాస్తవమునకుఁ గాఁడని చెప్పుచుఁ బీటరనిపిలువఁబడువాఁడు మొదట జానయినను దాఁ జెప్పుకొనుదానినిబట్టి లోకము పీటరని పిలువకతప్పదని దృష్టాంతప్రదర్శనపురస్సరంబుగఁ బ్రతివాదులు వాదించుచున్నవారు. ఈవివాదముయొక్క పర్యవసాన మిట్లు నామాటలతోఁ జెప్పనయ్యెను.

(14) వివాదపర్యవసాన మేమిటన? మనుస్మృతిలోఁ జెప్పఁబడిన బ్రాహ్మణుఁడు బ్రాహ్మణకులములో జాతమాత్రుఁడేనా లేక బ్రాహ్మణుఁడు చేయవలసినకర్మల నుండవలసిన గుణములు కలిగియున్నవాఁడా యనునది. వాదిప్రతివాదు లుభయు

§. గురుబాలప్రబోధిక ద్వితీయకాండము బ్రహ్మవర్గము
బ్రహ్మణి పరబ్రహ్మణి నిష్ఠావత్వాత్ బ్రాహ్మణః బ్రహ్మమందునిష్ఠగలవాడు
బ్రహ్మణః కులే భవత్వాద్వా బ్రాహ్మణః బ్రహ్మకులమందుఁ బుట్టినవాఁడు.

• కం॥ తత్తత్కృతికరణార్హులు।తత్తద్గుణములలట్టి ధన్యులెకాని
రిత్తగు బ్రహ్మణలాదిక।మిత్తఱఁగలవారు కాక యెన్నఁగననుచుౘ॥

కం॥ దృష్టాంతపూర్వకంబుగ।స్పష్టంబుగ వ్రాయఁబడిన జడ్జిమెంటునొగిౘ
గష్టమనక పఠియించిన।దుష్టులుగాకుండరెవరుఁ దోడ్తోమనలోౘ॥

కం॥ గుణములె ప్రధానమై త
ద్గుణయుక్తులె కొన్నిక్రియలకుం జాలెడిచో
గుణగణముును నటులె క్రియా
గణముునె సృష్టింపవలయుఁగద ప్రథమమునౘ 13

ఆ॥ అట్లుకాక బ్రాహ్మణాదివర్ణంబుల
నెందు కేరుపఱిచె నీశ్వరుండు
ఏరుపడినకులము లేమిప్రయోజన
మాచరించినట్టు లరసిచూడ॥ 14

లుసుమనుష్యులనియెంచఁబడుటకు సమానాధికారముగలిగి యున్న వారు. ఒక పనిచేయుటకు వారికిఁ బ్రత్యేక మధికారముండి ప్రతివాదులకు లేకపోవుటయనునది యా పనిచేయుటకుఁదగిన యోగ్యత వారియం దుండియుండుటవలననైయుండవలె. మనుష్యుని సత్తననుసరించి విధులేర్పడినవికాని విధులు ముందేర్పడి యందునిమిత్తమై యామనుష్యుఁడు సృష్టింపఁబడలేదు-భగవంతుఁడు సృష్ట్యాదిని విధుల ముందేర్పఱిచి యందునిమిత్తమైన మనుష్యులఁ దరువాత నేర్పఱిచినాఁడన్నను నట్లుచేయుటయందుఁ దనకుఁగల యుద్దేశమునను సరించియే చేసియుండవలె. • అట్లేర్పడినమనుష్యు లాయుద్దేశితమైన పనుల కనుకూలమగు యోగ్యతలుగలిగియుండవలెను-స్థూలాకార మందఱికి నొకవిధముగానే యుండును గావున నీగుణములు మానసికములును నీతికిని మతమునకును సంబంధించినవియుఁగా నుండవలయును-పూజార్హములగు విగ్రహాదులకు సంబంధించి యుండవలసిన మతవిషయములో మనస్సును నాత్మనే చూడవలయునుగానిచర్మచక్షురగోచరముగున్నూలాకరమును జూడఁగూడదు- ఈ హేతువులనుబట్టి బ్రాహ్మణశబ్దము గుణవద్వాచకమగుఁగాని జాతివాచకము కానేరదు- బ్రాహ్మణత్వ వ్యవహార మాత్రము బ్రాహ్మణశబ్దము సార్థకముకాదు- ఈప్రకారము మతసంబంధ కార్యముల నెరవేర్పుట కుండవలసినగుణములును మతవిషయమగునధికారమును నొకపక్ష్యా

శుద్ధాంధ్రహరిశ్చంద్రచరిత్రము.

ప్రథమాశ్వాసము.

చ॥ సిరిగడియించి తండ్రియనుచెల్వన వేల్పయి యాగిఁ బ్రొద్దుచూ
ల్పురుఁడయి తాయవర్పుకొలవుం బెనుసంద్రవుఁ జందమామయై
గరుసను వెన్నునింగొలుచుకర్జము సత్తెము వీడకుండఁగాఁ
బరఁగిన వీరరాఘవుఁడు ప్రాపయిప్రోవుతనన్ను నిచ్చలున్॥

ఉ॥ పుట్టువు పెంపు మిత్తి గల ముజ్జగముల్ దనలోననుంచి మేల్
మెట్టుచు మేనిదాల్పులకు మేరలొసంగుచుఁ గన్నతల్లియై
యిట్టటులెంచరానినెన రెంతయుఁ బూనిన వెంకమాంబ యి
క్కట్టులనెల్లఁ బోనొడిచి కావుత సత్తిగొనాలమిన్న నన్॥ 2

మ॥ వరుసన్ మాటల గల్మలన్ గెలుపులన్ వాసింగనంగూర్చు చ
బ్బురమౌనత్తుల కన్నిమేనులను నింపుల్ గుల్కఁగాఁదాల్చి దే
వరయై క్రాలెడి సిందువెల్గు పలుకుల్ బల్మిర్లు మేల్పత్తువల్
తిరమౌనట్టుల నన్ను నేలుతఁ గడిందిన్ నిచ్చలుం బాపుచున్॥ 3

ఉ॥ మానిసు లేనిఁ దొడ్డొలుత మానకకొల్తురు ముజ్జగంబులం
దేనికమోముచేతనవఁ డెంతయుఁగ్రాలెడు గట్టుపట్టి యౌ
వ్వానిని ముద్దుపెట్టుకొని పాయనిప్రేముడిఁ జూపుచుండు నెం
తేనియుఁ గర్జపుంజెరుపు లేలునెవం డతనిం దలంచెదన్॥ 4

మ॥ కడలిన్ దాటినమేటి రక్కసుల ప్రక్కల్సేయుమేలీటి నె
క్కుడునన్ వేలుపుసామిసాటి నుడివాల్గొన్నట్టిజేజేలరా
యడుగుందమ్ములఁ దేటిఁ గీడుగమి డయ్యన్ వేల్పునుడ్లున్నచీ
టి డొగర్దేర్చెడినూటి గాలికొడుకున్ డీల్పాటుతో వేడెదన్॥ 5

ఉ॥ చిన్నతనంబునం గయితఁజెప్పెడి నేర్పునొసంగి పిద్దెలం

వన్నెకుఁదెచ్చి శోంతియనువంగడమందున వెల్గు రామశా
స్త్రి న్నెనరుంచఁగొల్చెద మదిం దిరమైతగు నెజ్జబత్తిఁ జేన్ ॥ 6
ఉ॥ కాఁపురమున్ దొసంగుగమి గాంచక మూఁకగొనాల కావలన్
బ్రాఁపగునిందు వెల్గఁగని పాయనిసంతస మొందఁ జేయు నా
యోపిక పేర్మిఁ దోనిడినయొజ్జను నాపినతండ్రిఁ దాల్మిచే
నేపగువంగడంపునెల నెన్నుదుఁ గొండలరావు నిత్తెమున్ ॥ 7
చ॥ తెనుఁగున నచ్చతెన్గునను దేటగు వేలుపుబాసఁ గబ్బముల్
పొసరఁగ వెన్క నిప్పు డిఁకముందటఁ గైతను గూర్చుపెద్దలన్
నెనరునఁ దప్పులంగనక నిగ్గులనే కనుచుండ వేడెదన్
బనివడి దోసము ల్వైదకువారలజోక్యము నాకిఁ కేటికిన్ ॥ 8
వ॥ నిత్తెంబులగ్గులొసంగుటకు నాయొనర్పంబూనిన సత్యహరిశ్చం
ద్రు చరిత్రమునకు వ్రాయమొదలునెట్టి దిట్టతనంబగు నెమ్మదినుండునంత
సీ॥ సైరణచేత నిజ్జగమునఁ బొగడంగఁ
బడి తేగమున గొప్పపగువు దాల్చి
సత్తుచేఁ బేరొంది జమునూడు గొల్వంగ
నిత్తెమౌ నెమ్మదిబత్తిఁ గల్గి
ఆల బాఁపనుల బోనాలచేఁ దనియించి
పెద్దలఁ బిన్నలఁ బ్రేమఁ బెన్చి
గడియించు నేర్పునఁ గడిమిగలాఁడునై
యన్నయానతిదాట నగడుఁ జెంది
మూలపేటను పల్లెలోఁ జాల ననము
వెలయఁగా రాయవరపనుకొలమునకును
దివ్వెయై వీరరాఘవదేవరదగు
నన్నుఁగన్నట్టివాఁడు గొనాలమిన్న ॥ 10
చం॥ అతఁడొకనాఁడు వాదుకల నక్కజమొప్పఁగఁ గానుపించి "కూ
నతనముచేతఁ గబ్బముపొనర్పఁగఁ జూచెదు, బావ్రమైన నీ

జతనమునసందు సాయపడి సాగఁగఁ జేసెదఁ బట్టివాట, నే
కత దెనుఁగింతొ యందె నను గాదకుఁదొల్తను బేరుకొమ్మొగిన్

చం॥ కొడుకవునీవు, నిన్ననుట కోరికలెల్లను నావి పండఁగాఁ
బనుటయె కాదె, తండ్రి పెరవాఁడొకొ వేలుపుగాక, యెంచఁగా
బుడుతవుగావు నీకెఱుకపో, యదిగాకయు నాదుపేరు నీ
వెడఁదనుగొల్చు వెన్ను నిదె, యెన్ను మునన్నటుగానఁ దొల్తఁగాన్

ఆ॥ ఇదియుఁగాక వినుమ యింకొక్క యుబ్రింబు
నీకుఁ గూఁతుసంతె నెగడెఁగాని
కొడుకుసంతు లేదు, కొమరునిగనునట్టి
చెలువుగూడదీనఁ గలుగు,, ననియె 4

మ॥ అనియిట్టుల్ కలగాంచి మేలుకని నాకయ్యారె! నాతండ్రిఁ గ
న్గొను మేల్సేకురెనేఁటికంచు బలు కుల్కుం జెంది యే నెన్ను వె
న్ననుప్రుచ్చిల్లెడి నల్లవాఁడె యిటు గానన్ వచ్చెఁ గన్నట్టియా
యనఁగానంచును బత్తిసంతసము లొండై ముప్పిరింబొందఁగన్ 14

కం॥ కలనైననిజముదప్పని
బలుతేఁడనిపేసువడయువానికతన్ నేఁ
దెలుఁగింతునంట, తండ్రిని
తొలుతం గొండాడుదునఁటదోసములున్నె 15

తే॥ తండ్రిపల్కులు నెరవేర్పఁ దడయుకుంట
యసము లగ్గులు నొందించునదియగాన
కన్నయాతనియానతి గడవకుండి
తొలుత నా వంగడం బెన్నుదును గడంక॥ 16

ఉ॥ తాలిమిమీఱ నీలయనుతామరకంటియు నేలచేడెయున్
గ్రాలుచు నంజదమ్ములఁ దిరంబుగనొత్తఁగఁ బాలవెల్లిలోఁ
దేలినమఱ్ఱియాకుపయిఁ దేజున నిద్దురవోవుచుండు వే
సాలు పందింటి దాలిచినసామికిఁ బొక్కిలిదమ్మి వింతగాన్ 17

సీ॥ పలుమొగంబులఁ దొలిపలుకులనాల్గింటి
సారముదప్పక చెప్పు బిరుదువాఁడు
పాటలుఁబద్దెముల్ పరఁగువిద్దెలురెండు
పాలిండ్లుగలయింతి నేలువాఁడు
పలువుగా నొడలిదాల్పులమూకఁబుట్టించి
నొసళులవ్రాఁతల నొసఁగువాఁడు
తెలి వినుదిమ్మరి తేజిపై మసలుచుఁ
దమ్మిగద్దెను గొల్వుదాల్చువాఁడు
బమ్మ తెరగంటులకుఁ బెద్ద తమ్మిచూలి
తాత తగవులజడదారితండ్రి నల్వ
నిక్కువపుజగము నేలెడి నేర్పుకాఁడు
పుట్టు తనయంతగలిగెజెట్టి పుట్టు॥ 18

క॥ అట్టినలువ ముజ్జగములఁ
బుట్టింపఁగ నొదవిరపుడు మొగము బుజములన్
గట్టడఁగఁ దొడల నడుగుల
బెట్టుమగలు పార్లు తేండ్లు బేరులు కాఁపుల్॥ 19

క॥ ఆనాల్గుమేనిదాల్పుల। లోనెంతయుఁబార్లువేల్పులుగఁబలుకుబడిన్
బూనిరి, గౌతముఁడందులఁ। గానయునికిపట్లఁ బెద్దగా ననముగొనెన్॥20

సీ॥ దోసాలతిట్టులఁ దొలఁగించునీర్వాని
వెలయువాఁక జగాన నిలిపెనెవఁడు
సొగసుదియనుమరుల్ చూఱఁబుచ్చియుఁ దప్పఁ
జేయునాలిని రాయిఁజేసెనెవఁడు
వెన్ను నేడవపుట్టు మన్ననవడసిన
బంటుతల్లిని గన్నవాఁడెవండు
తనకుఁబుట్టిరో లేదో యని పట్టి దుగనేటఁ
ద్రోసి కోఁతులుగాఁగఁ జేసెనెవఁడు

అట్టిజడదారి గౌతము ననుఁగుకోలము
బంతిలో రాయవరపను వంగడంబు
డంబుగనుగాను నీగి కడ్డంకిలేక
తోడరు బిరుదుమగలును మంతురులు వెలయ॥ 21

ఉ॥ అందులనొప్పెఁ బ్రెగ్గడయు నంజిబాదులవిందు వెన్న నే
నిం దగఁ దేర్చు మరునిం దెగడందగు మేనిగున్న యు
ల్బొందఁడు కీడుఁజూపఁ డుడు ను త్తలపాటులు సున్న సుబ్బరా
వందులనిందులం దిరముఁనందినకీరితిగన్న మేటియై॥ 22

సీ॥ బాసలెన్నియొపల్క బ్రాయనుజదువను
బలునేర్పుగలిగిన బల్లిదుండు
పగఱనందఱ ననిఁ బరిమార్చు కైదువ
పోడిమియెఱిఁగిన నాఁడెకాఁడు
కలనైనఁ బెరబోంట్లఁ గన్నవారిఁగ నెంచి
లాఁతిపైఁడియటన్నఁ జేతఁగొనఁడు
పేదలకిడుటన్న లేదు కేలునకు నె
మ్మోగతాళికైన బొంకెఱుఁగఁ డెప్పుడు
ఏలికలకెల్ల మేలుఁ జాలఁగూర్చి
ప్రెగ్గడలలోన మిక్కిలి పేరుపడసి
అందఱకు నోటిలో నాల్కయట్ల కలసి
మెలసి యాసుబ్బరాయండు వెలఁగుచుండు॥ 23

సీ॥ ముమ్వేల్పుమిన్నల పుట్టులకెక్కయా
బమ్మతానైన నేర్పరియనంగ
ప్రొద్దుచూలీరీతిఁ బుట్టించెనోయని
బిచ్చిగాండ్రందఱుఁ బేర్మిఁబొగడ
తాతవ్రాఁతకు లోఁబడగుఁగాని యితని య
క్కరమునఁ గొదవ పేదరికమనఁగ

ఓరుపు మొగరూపునొందెనో యని చూప
ఱులకెల్ల సంతసంబొలుకుచుండ
తేజ స్నేమంబు నిక్కంబు తెగువ మంచి
యడఁకువయు నొక్క మేనియై యడరెననఁగఁ
గీరితిని సుబ్బరాయఁడు పేరువడసె
మానిసియె వేలుపతఁడు జగానఁగాని 24

ఆ॥ అట్టిసుబ్బరాయఁడనుఁగుఁగాఁ జేపట్టె। శంబమ నెడిముద్దుచాన నోర్తు
ఆమె నేలకూన నైనగుబ్బలిపట్టి। నైన మెచ్చనట్టియన్నగరిత॥ 25

కం॥ వల్లూరిపేరుగలపు। ట్టిల్లును మెట్టినయనంపుటిల్లును వాసిన్
డిల్లపడకుండసిరులన్। బెల్లుగ శంబమ్మమనిపి పేరునుగాంచెన్॥ 26

సీ॥ మగనిసామేన నిల్పుగొనంబు లేకున్నఁ
జలిగట్టుచూ లామెనవతువచ్చు
ఇంటింటఁ బెఱవారి నెనయూట లేకున్నఁ
బుడమిచూ లామెకుఁబురుడువచ్చు
బాసలలోఁ బలుపాట్లఁబొందక యున్న
బొమ్మచేడియ యామెఁబోలవచ్చు
మేను లేనట్టిపెన్మిటిఁ బొందకుండిన
మరునిముద్దియ యామె మాద్రివచ్చు
ననుచుఁ దనసాటిపువుబోఁడు లనుకొనంగ
నవ్వుమొగమును జిన్నారిపువ్వుమేను
మంచిగొనములు పజల మన్నించునేర్పు
గలిగి శంబమ యలరె లగ్గులు చెలంగ॥ 27

కం॥ ఆసుబ్బరాయశంబమ। లీసిసుమంతైన లేనియిరుకొమరులబల్
వాసిగఁబడసిరి కొంటెలు। వేసర సంజీవరాయవీఱ్రాఘవులన్॥ 28

తే॥ వరుసలేమిని నొకరంగువారుగామి
బంతితేరుల రాపట్ల పసను దెగడి

కన్నదొక్కటిగ్రొత్త నిక్కంబుగాఁగఁ
గ్రాలె సంజీవవీర రాఘవుల జంట॥ 29

కం॥ గొనముల మేనుల గుర్తుల
ననువుగలుగువారెయైన నొఁ బుట్టువు వే
అని కట్టినలువు వేల్పుల
తనివిగొనరు రెండు లేనితనమున వారల్। 30

ఆ॥ కన్న వానితోడఁ గయ్యమాడకయున్న
నిరువు రొక్కమాటుపొరయకున్నఁ
బుడమికొమిరెపల్లు పురుడగు సంజీవ
రాయనకును వీర రాఘవునకు॥ 31

సీ॥ అన్న మాటకు మాఱులని పగనొందిన
మగపదికంటి సైదోడు నెన్ని
కొలముకట్టడ మానుకొని కన్న వానిన
దూఱుహొంబువ్వచూల్దారి నేఱి
పాటఁబాడుచు బత్తిబరఁగిన ట్లాడెడి
కయ్యంపుఁదనుబోతుఁ గాసిఁ జేసి
నేమంబుదిగనాడి నీచురాలినపొందు
కావిగోచులసామి కలిమినులిమి
పలుకుదిరమును నేమంబు తెలివి గరుసు
గలిగి చెలిమియుఁ గూర్మియుఁ జెలువ మెఱపుఁ
జెలఁగఁ గ్రాలుదు రెపుడు సంజీవరాయ
వీరరాఘవమంతురుల్ బీరమునను 32

కం॥ ఆయుద్దటిలోఁ బెద్దయి
యేయెడ సంజీవరాయఁ డేపుమిగిలెన
బ్బా! యితఁ డెంతటిబలుగనుఁ
డో యని పజలెల్లఁబొగడ నోపికగనియై 33

సీ॥ వ్రాసెనా వెయికలాల్ వరలుచెల్వునవ్రాయు
నక్కరంబులు ముత్తియములఁబోల
చదివెనా పసివాఁడుసయితము తెలిసికొ
నంగ వక్కాణ మెఱుంగఁజేయు
పల్కెనా రచ్చలో బళిరా!యనంగ మేల్
పొత్తాలదోరణి పొత్తుపఱచు
కాంచెనా చూపఱుల్ గట్టివాఁడితఁడంచు
నెంచ య్యపుఁజూపు నెనయఁజేయు
మూలపేటను వెలసిన యాలగాప
రిని జగన్నాథుఁ గొల్చు కోరికదలర్ప
నెదకుఁ జెరచూపులేని యింపొదవఁగూర్చి
యడరెసంజీవరాయప్రెగ్గడసతంబు॥ 34

కం॥ సంజీవరాయఁడల సిరి
కిం జతగ వరమ్మయనఁగఁగెరలు ముగుదమి
న్నం జేపట్టెను మఱపను
సంజయిరులగములఁగలఁచు చందురువెలుఁగున్॥ 35

కం॥ ఆయన కాపెకుఁ బుట్టిరి
నాయముచే వాసి కెక్కి నమ్మినవారిన్
జేయూఁతనిచ్చిమనుపఁగ
వాయిచెడనివారు ముగురు పరువగుకొడుకుల్॥ 36

తే॥ జగములో సుబ్బరావన సాంబమూర్తి
యనఁగ హన్మంతరావన నలరిరి ముగు
రొప్పువారన గొనముల మెప్పువారు
ననఁగఁ బెంపునుగనుచు మేలెనయఁగలిగి॥

కం॥ ఆముగురఁబెద్దవాఁడై సామిదిసూనింగిలీషుచదువునగనిమై
బామెవరిసోఁకకుండఁగ నోమెఁబజలసుబ్బరాయఁడొప్పగుపేరన్॥ 4

శ్రీసనాతనధర్మహర్మ్యము.

వర్ణవ్యవస్థాత్మక ప్రథమసోపానము.

ఈహర్మ్యము సకలసనాతనధర్మానుష్ఠాతృజనావాససుఖసంధానసంవిధానావధానియగు పరమేశ్వరుని యాజ్ఞానుసారముగా సనాతనధర్మహర్మ్యనిర్మాణచాతురీధురీణులగు మను, యాజ్ఞవల్క్య, వసిష్ఠ, భరద్వాజ, పరాశర, వ్యాసాగస్త్య, నారదాది మహర్షివరేణ్యులచే నిర్మింపఁబడినది. „సనాతన శాశ్వతమైన, ధర్మ లోకముల నెల్లధరించు లేక లోకములచే ధరింపఁబడు, హర్మ్యము సౌధము" అనియర్థము. దీనివలన ధర్మదైవతములకు భేదములేదని బోధపడుచున్నది. అట్టి సనాతనధర్మహర్మ్యము నారోహణము జేయుటకు ననువుగా వర్ణాశ్రమాచారములను నిరపాయములైన సోపానములుగూడ నిర్మింపఁబడియున్నవి. వీనికన్న మిన్నలైన సోపానములు లోకములనెల్ల గడిగి గాలించినను గానరావు. ఇది సత్యమని పరదేశపండితమండలాఖండలులు గూడ నుడివియున్నారు. విషయమిట్లుండ మనసోదరులలోఁ గొందఱు పరసోదరుల బోధలకు లోనయి సంఘసంస్కారులను పేరిడికొని "తాఁజెడ్డకోతి వనమెల్లఁజెఱచె" నన్న లోకోక్తిని సార్థకము జేయఁగంకణముకట్టుకొని పైఁదెల్పినసోపానములనెల్ల మొదలంటఁ దీసివేసి మన మొక్కసారిగ సౌధముపై కెగయుదమని యుపదేశించుచు సోపానములను నిర్మూలించుట కుపక్రమించియున్నారు. కాని వారి నిర్మూలనసాధనము లత్యల్పశక్తికలవగుటచే వానిని మొదలంటఁదీసివేయుటకు సమర్థములుగావు. కాకపోయినను వానితోడనే సోపానములయందచ్చటచ్చటఁ గొన్ని మెఱుఁగులను బెట్టియున్నారు. కావున సనాతనధర్మహర్మ్యారోహణతత్పరుల మెల్లరము మన సంస్కారసోదరులఁ బారఁద్రోలి యీ సోపానములను సంస్కరించుకొని కాపాడుకొనవలసియున్నది. అందులకై మా యెఱిఁగినరీతిని క్రమముగా సోపానసంస్కరణాత్మక విమర్శనగ్రంథములను వ్రాయఁబూనితిమి. కాన సనాతనధర్మాభిమాను లందరును మా యుద్యమమునకుఁ దోడ్పడి మా గ్రంథముల నాదరించి సనాతనధర్మోద్ధరణము గావింతురుగాత.

ఇట్లు, సనాతనధర్మాభిమాన విధేయులు.

ప్రశ్నార్ణవాపోశనము.

సుజనవర్యులారా!

ఇది కలికాలముకదా! కలి, తనప్రభావమును నలుగడల వెలిగింపఁదలఁచి ధర్మముల నధర్మములఁగాను నధర్మముల ధర్మములఁగాను బోధించు బోధకులను సిద్ధముసేసి లోకమునం దెల్లెడలను వారిని బ్రవేశపెట్టియున్నవాఁడు. వారు కలి కటాక్షమున నపాండిత్యమునందును, లోకవంచకత్వమునందును, ననన్యసామాన్యశక్తులను సంపాదించినవారలు కావునఁ దమమతమున కెదురైన పండితుల నెల్ల బూతులపాండిత్యమున నోడించుచుఁ గలిమహాపురుషుని కోరికలఁ గొన్నిటిని గొంతవట్టు గొనసాగించుచున్నవారు. కవిరాజునకుఁగాని, యాతని సేవకసముదాయమునకుగాని, మన సనాతనధర్మముల నిర్మూలించుటయే ముఖ్యకర్తవ్యమైయున్నది.

అందులకై వారు పలుసమాజరూపముల ధరించి నలుదెసలఁ బరిభ్రమించుచున్నవారు వారి వేషభాషాచారములలోఁ గొన్నిటినిఁ క్రమముగా నీదిగువ నుదాహరించుచున్నవారము కాన వీని సావధానమానసములఁ బరికించి సత్యసారమును గ్రహింతురుగాత.

కలిచోదిత మతములు.

ఇవి సనాతనధర్మనిర్మూలనమునకుఁ గంకణముఁగట్టుకొనికొన్ని శతాబ్దములనుండి పనిఁజేయుచున్నవి. వీనిలో మొదటిది మహమ్మదీయమతము. ఇది బోధను వెనుకను బాధను ముందును నిడుకొని ప్రవర్తించుటచేఁ దానే యోడిపోవలసివచ్చెను.

అటుపై నాపనిమీఁదఁ బయలువెడలిన రెండవమతము క్రైస్తవము. క్రైస్తవమతనతీతిలకము పైదానివలె బాధను సాధనముగా నిడుకొనక శాంతమును బూని తన వన్నెలఁ జిన్నెలఁ జూపుచు ధనాశ గొలిపి మన హైందవ సోదరులలోఁ గొందఱి వ్యామోహితులఁగావించి యీ ధర్మచ్యుతులగువారితో సంయోగసంతోష మనుభవింప మొదలిడెను. అటుపై సనాతనధర్మపరాయణులు తమసోదరులు పరనారీసోదరత్వమును వీడి కామాయత్తులై చరించుట కని విషాదమునుఁ

బొంది శోదరీసంగమము నరకహేతువని బోధింపసాగిరి. తొలుతఁ దెలియక చెడినవారు చెడినను దరువాతివారు పెద్దలయుపదేశముల ననుసరించి యీ పెడత్రోవను గన్నెత్తిచూచుటకుఁగూడ నోడిరి.

తరువాత నాక్రైస్తవమతవనితామణి తనప్రయత్నము విఫలమగుటకు వ్యసనపడి చలమూని తానిఁకఁ గపటోపాయము నాశ్రయించి మాఱువేషముల వేసినఁగాని తనకోరికలు గొనసాగవనియెంచి హిందూసుందరిసిఁబోలు వేదశాస్త్రాచారవిరుద్ధప్రవర్తనముగల బ్రహ్మసమాజమను భూమికను దాల్చి "నేను మీజాతికన్నియనేకాని యన్యకన్యనుగానుగాన ననుఁగూడి సుఖింపుఁడ"ని బోధించి లోకజ్ఞానశూన్యులగు మనబాలురఁ గొందఱఁ దనవలపను వలలోనఁ జొనుపుకొనఁజొచ్చెను. అటుపై మనలోని ధర్మజ్ఞులా మర్మమునుఁ గనిపెట్టి తనసోదరుల కాగుట్టుఁ దెలిపి సోదరివేషము వేసినంతనె దానితోడి కూడిక నరకహేతువు కాకపోదని ఘోషింపసాగిరి. అంతకుముందే చెడిపోయినవారు పోయినను మిగిలినవా రామెయువిని యీబ్రహ్మసమాజకన్యయెడ సామాన్యబుద్ధివహించి విరమింప మొదలిడిరి.

పిదప నాక్రైస్తవమతసతీమణి కామరూపిణికావున నాభూమికను నట్లుంచియే కపటపూర్వకముగు వేదశాస్త్రాచారవర్తనముగల యార్యసమాజమను వేషమును వేసికొని నిష్కపటవేదశాస్త్రాచారాభిమానులగు హిందువులలోని కొందఱుసోదరులను స్వకటాక్షానుచరులనుఁ గావించుకొనెను. ఆపైనఁ బూర్వాచారపరాయణులా యార్యసమాజకన్యకయొక్క కృత్రిమచర్యలనుఁ దెలిసికొని తమసోదరులకు వానిని విప్పిచెప్పసాగిరి. అందువలనఁ దనమనోరథ మీడేరమినిఁ గనుఁగొని యాక్రైస్తవమతలలనాలలామ యీ యార్యసమాజవేషమును నట్టుంచి "దివ్యజ్ఞానసమాజము" అను దివ్యసుందరవేషమును వేసికొని తన (ఎవరెవరి వేదశాస్త్రానుకూలములగు జాతిమతాచారములందు వారు వారుండి యొక జ్ఞానజిజ్ఞాసఁ జేసికొనుసమయమునందుమాత్రమె యందఱుదివ్యజ్ఞానసమాజము) తోఁ గూడుచుండుఁడని కోరమొదలిడినది. పరభాషాపండితులగు మనసోదరు లాకలికిపలుకుల విని యీవలపులబోటి

కూటమివలనఁ దమ కేవిధమగునష్టమును లేదని భ్రాంతిపడి యాదివ్యసుందరినిఁ బొందుట కారంభించిరి. అట్లు పొందినవారలలో మొదట నెన్నఁదగినవారు శ్రీయుత జిడ్డు నారాయణయ్యరుగారు. వీరాదివ్యసుందరదనపొందుటఁ బొందఁగోరి తొలుతఁ దనపుత్రులనుగూడఁ గానుకగా సమర్పించి యామెతోఁగూడి సుఖమనుభవించి యాసుఖము పయోముఖవిషకుంభమువలెఁ గన్పడి తనను బాధించినతోడనె తోడిసోదరుల మేలుఁగోరి యావిషయమును జగద్వ్యాపనముఁగావించిరి. అందువలన సామాన్యజనులకందఱికి నాదివ్యసుందరిమీఁదనుగూడఁ గామము సన్నగిలపాగెను.

అటుపైఁ బైనఁదెలుపఁబడిన కన్యలకొఱకయి తమతమమతములనుండి విడివడిపోయిన యాకాముకులు వెనుకకుమరలుట కిష్టముండినను వీలులేమి లోకమునుఁ దమలోకమునఁ జేర్చుకొనుటకై మొదల సంఘసంస్కరణపక్ష మవలంబించితిమని సవ్యాచారములఁ దెలుపు శ్రావ్యప్రబంధముల (ఉపన్యాసములను, వ్యాసములను) వినిపించి దానివలనను ఫలమునుగానక యెట్లైన నాయాచారముల సంఘమున నెలకొలుపవలయునని యెంచి దృశ్యప్రబంధములు జనాకర్షణసమర్థములనితలఁచి యాసమాజకాముకుల స్త్రీపాత్రలనుగానిడుకొని సంఘసంస్కరణనాటకములలోఁ బ్రధానములనఁదగిన (1) ఏకజాతి (వర్ణసాంకర్యము) (2) రజస్వలావివాహము (3) విధవావివాహము (4) విదేశగమనము (5) నిమ్నజాత్యుద్ధరణము, అనెడి యైదునాటకములను నాడుటకుఁ బ్రారంభించిరి. ఇవియుఁ బండితాసహ్యకరములై సంఘవినాశకారకములై యుండుటనుబట్టి సామాన్యజనులుగూడ వానియెడ విముఖులైరి. అగుచున్నారు. కాఁగలరు. కాని సామాన్యజనోపకారమై ప్రతివాదులవాదములను నిరసించుటకుఁ బూనుకొని మనము వారియుపన్యాసములకుఁ బ్రతిగాఁ విమర్శోపన్యాసములను జేసియు, వారివ్యాసములకుబదులుగాఁ విమర్శనవ్యాసనములు వ్రాసియు, వారిగ్రంథములకు వ్యతిరేకముగా విమర్శనగ్రంథముల రచించియు మనప్రతివాదులతోఁ దలపడి పోరాడి సనాతనధర్మోద్ధరణము గావించుకొన

వలసియున్నది. అపని నుపక్రమించి మా రోపినంతవఱకు నుపన్యాసములఁజేయుచు వ్యాసములనువ్రాయుచు నిపుడు శ్రమచేసి సంస్కరణనాటకవిమర్శనగ్రంథములను వ్రాయఁబూని యందు మొదటిదగు "నేకజాతి" నాటకవిమర్శనమనఁదగునీ

ప్రశ్నార్ణవాపోశనము.

అను చిన్నిపొత్తమును రచించితిమి. ఈపుస్తకము "ప్రశ్నార్ణవాపోశనము" అనుపేరువడయుటకుఁ గారణము కొందఱకుఁదెలియక పోవునేమోయనితలఁచి యీవిషయ మిందుఁ గొంత విన్నవించుచున్నవారము.

పూర్వమున రక్కసులు సముద్రమునదాగియుండి దేవతలు పరాకుననున్నతఱి వారిపైఁబడి బాధించి వా రెదిరించినతోడనే పరుగిడి పారావారమున మునిగియుండ మొదలిడిరి. దాన సురలాయసురుల రూపుమాపలేక బాధలకుఁతాళఁజాలక యగస్త్యమహామునిపాలికింజని పాదములపైబడి రక్షింపుమనివేడిరి. ఆపు డాశ్రితావనతత్పరుండగు నామహర్షి దానవులు దేవతలచేతఁ బడుట కనువుగా "అర్ణవాపోశనము" గావించెనను కథగలదుగదా? కలదు. అట్లే ప్రశ్నార్ణవమున దురాచారరాక్షసులు దాగియుండి సనాతనధర్మదేవతలనఁదగు సామాన్యజను లేమరియున్నతఱి వారిపైఁబడి బాధింపసాగిరి. ఆబాధలు పడలేక వా రీగ్రంథాగస్త్యమహర్షి శరణుఁజొచ్చిరి. శరణాగతరక్షణదీక్షాపరతంత్రుఁడగు నీగ్రంథాగస్త్యుఁ డాదురాచారరాక్షసులు ధర్మదేవతాపరావతారులనదగు సామాన్యజనులచేతఁ బడుటకై ప్రశ్నార్ణవాపోశన (ఖండన)ము గావించియుండుటచే నీగ్రంథరాజమునకుఁ బ్రశ్నార్ణవాపోశనమని పేరువచ్చినది

ప్రశ్నార్ణవము.

చరిత్రఁదెలియని సామాన్యజనులకుఁ "బ్రశ్నార్ణవాపోశనగ్రంథపఠనమువలని ప్రయోజన మంతగాఁ గానరాదు. అందులకై ప్రశ్నార్ణవచరిత్ర సంచుక నిట వ్రాయుచున్నారము. ఇయ్యది హిందూపురనివాసులగు శ్రీమదార్యనారాయణమూర్తిగారిచే రచింపఁబడినది. ఇందు

జాతులు మృగములందు నిత్యములును వర్ణములు మానవులందు గుణకర్మానుసారముగాను నుండునని శ్రుతులును, బూర్వులును, జెప్పి వర్ణవ్యవస్థనుఁ గావించినట్లు వ్రాసియున్నవారు వారివ్రాతనుబట్టి చూడ మూర్తీఁగా రార్యసామాజికులైనట్లు తోఁచెడిని.

ఆర్యసమాజము.

ఇది క్రైస్తవమతమువలె హిందూమతమునకుఁ బ్రత్యక్షవిరోధి గాకయు బ్రహ్మసమాజమువలె వేదశాస్త్రాది సర్వప్రమాణసన్న్యాసమును గావించకయు, దివ్యజ్ఞానసమాజమువలె "జాతివర్ణకులస్త్రీపురుషాదిభేదముల" నిర్మూలించకయుఁ బ్రవర్తించుచున్నట్లు పైకింతనటించినను లోలోపల సర్వాభిప్రాయములందును సాటిసమాజముల ననుకరించి పేరునకు మాత్రమే ప్రత్యేకముగానున్నట్లు వివేకలోకమునకు గోచరించును. కాన నీయార్యసమాజముకూడ జాతిభేదనిర్మూలనమునకుఁ గంకణముఁగట్టుకొనినట్లు చెప్పకతప్పదు. దీనికిచ్చెడిప్రత్యుత్తరములే మిగిలినసమాజములన్నిటికిఁ బ్రత్యుత్తరములైయున్నవి. కావున వారును నీగ్రంథమునకు నుత్తరవాదులగుచున్నారని గ్రహింతురుగాత! ఈయార్యసమాజమును సంస్థాపించినవారలు

శ్రీదయానంద సరస్వతీస్వాములవారు.

వీరు పాంచాల(పంజాబు)దేశమునయున్న సదాచార సంపన్నమగు ఘనతఁబొందిన బ్రాహ్మణజాతియందు జన్మించినవారు. వీరిఛాయాపటమునుఁగాంచినవారికి విరాటునికొలువుకూటములోనికివచ్చిన మల్లునియాకారవర్ణనము జ్ఞప్తికివచ్చును. వీరికి సంస్కృతమున మిడిమిడిజ్ఞానముమాత్రమె యున్నట్లు వారి సత్యార్థప్రకాశనామకగ్రంథమె చాటుచున్నది! ఈవిషయ మీవిమర్శనమువలనఁ దెలిసికొనఁగలరు. సంస్కృతపాండిత్య మెంతయుండినను వారు బహుగ్రంథదర్శులని వారుసంగ్రహించున వచనములు దెలుపుచున్నవి. కాని యేవచనముల నేసందర్భమున శతునకుకొనవలయునో యాసంగతి వారికిఁ దెలియదని చెప్పకొనవచ్చును. తమకేయర్థముగావలసియుండునో యాయర్థమునె యావచనములకు వ్రాయు

చుందురు. కొన్ని యెడల విరుద్ధార్థములంగూడఁ జేయుచుందురు. మఱికొన్ని యెడల మూలములో లేనియర్థమునుగూడ గూర్చుచుందురు. ఇంతియగాక తమవాదమును నిర్మూలించెడివచనముల నెత్తుకొనక వానినిఁ జల్లగ జాఱవిడిచి లోకవంచనముగావింతురు. ఇట్టిమహానుభావులుస్థాపించిన యార్యసమాజమునందు మనసోదరులు గొందఱు చేరి "పిన్నన్న చెప్పినదే వేదము" న్నట్లు వారుచెప్పినవే-పరమప్రమాణములనితలంచి మూలగ్రంథములనుఁ జూడక వారిపలుకపాఠమునె చిలుకలవలె ననుకరించి మఱికొన్నిగ్రంథముల వ్రాయుచున్నవారు. అట్టిగ్రంథకర్తలలో నాంధ్రదేశమున పైనారాయణమూర్తిగారును వార్యనారాయణమూర్తిగారును ముఖ్యులని చెప్పనొప్పును. మొదటివారు "ఈశ్వర రహాస్యసారహిందూవైవాహికాదిగ్రంథములను" రెండవవారు"ప్రశ్నార్ణ వాదిగ్రంథపుష్పములఁగూర్చిన"వైదికాంధ్రగ్రంథమాలికను బ్రకటించియున్నవారు. వీరికి

ప్రమాణగ్రంథములు

ఏవియో మనము తెలిసికొనవలసియున్నది. వారు వైదికాంధ్రగ్రంథమాలనుఁబ్రకటించుచున్నామనుటచే వారికి వేదములు పరమప్రమాణములైనట్లు తెలియవచ్చుచున్నది ఇది నిర్వివాదాంశము. "స్మృతులను బాటింపనివారు వర్ణసంకరులుగారా ?" యనియు "శూద్రో బ్రాహ్మణతామేత్యాది ప్రమాణముల ప్రకారము వర్తింపనివారు వర్ణబాహ్యులుకారా? " యనియు "చాతుర్వర్ణ్యంమయాసృష్టం అనుదానినినమ్మకపోయినచో.........నాస్తికులుకారా ? " యనియుఁ బ్రశ్నార్ణవనామకగ్రంథమునఁ బ్రశ్నించియుండుటచే మననారాయణమూర్తిగారికి స్మృతులును, భగవద్గీత, లోనగు పురాణేతిహాసములునుఁబ్రమాణములైనట్లు ధృవపడుచున్నది. ఇంతియగాక వీరు భారత వాయుపురాణ హరివంశాదిగ్రంథములనుండి వచనములను గ్రహించియున్నవారు. కాన నవిఁగూడ వీరి కంగీకారములైనట్లు తెలియవచ్చుచున్నది. ఇందులకు మా

ప్రతిజ్ఞ.

వినుఁడు. మన నారాయణమూర్తిగారు స్వవాదపోషణమునకై గ్రహించిన ప్రమాణగ్రంథమునుబట్టియే వారివాదమును ఖండించి యాఖండనము స్థిరమైనదని తెలుపుటకు మఱికొన్ని గ్రంథములనుండి వచనములను సంగ్రహించుచు వారివాదము శ్రుతిస్మృతిసూత్రపురాణేతిహాస జ్యోతిశ్శాస్త్ర సుశ్రుత యుక్తి హేత్వనుభవ చరిత్రాదులకుఁ బరమవిరుద్ధముగా నున్నట్లు నిరూపించుచున్నవారము. ఈమా ప్రతిజ్ఞను వీనులారవిని కొందఱు—

సనాతనధర్మరక్షణభారము.

అంతయు శికింద్రాబాదునందుండు మహబూబుకాలేజి ప్రధాన సహాయాంధ్రోపాధ్యాయులగు శివపురపువీరభద్రపాకయాజి చివుకుల అప్పయ్యశాస్త్రి శిరస్సులమీఁద భగవంతుఁడుకాని, ప్రజలుకాని పెట్టినారా? వీరేల యుపన్యాసములఁ జేయవలెను? వ్యాసములనేల వ్రాయవలయును? గ్రంథములనేలరచింపవలెను? అని శంకింపవచ్చును. కాన వారికి సమాధానమేమన? భగవంతుఁడు సర్వులయందును స్వజాత్యాశ్రమధర్మరక్షణభారమును ఇడియున్నవాఁడు జనులొకప్పు డొసఁగకపోయినను భారమునువహించి వివేకియగువాఁడు పనిచేయుట విరుద్ధముకాదు. ఇది ప్రతివానికిని విధియైయున్నది. అట్లొనరించనివాఁడు దోషదూషితుఁడగుననికూడఁ జెప్పుటకు సాహసించుచున్నవారము. ఇందువలన మేమును స్వజాత్యాశ్రమధర్మరక్షణభారమును వహించి పనిచేయవలసినవారమని తేలినది. అట్లేనిఁ బ్రతిమనుజుని యుపన్యాసవ్యాసగ్రంథములను విమర్శించుటకు మీకుశక్తికలదా? దానివలన మీకు ఫలముకలదా? లేనిచో నీవిమర్శనములకుఁ గారణములేమి? అని కొందఱడుగవచ్చును. వారికిఁ బ్రత్యుత్తరముగా మాకుఁగల—

విమర్శనకారణములు.

కొన్నిటినిపుడు నివేదించుకొనుచున్నారము. ఏమనుజుఁడు తానశక్తుఁడైయుండియు శ్రద్ధచే స్వధర్మస్థాపనమున కుద్యుక్తుఁడగునో వాఁడు

ఉపోద్ఘాతము

ఆర్యులారా!

తోటవల్లూరుగ్రామనివాసియగు రాయప్రోలు చలపతిగారి కోరికపై నీగ్రంథము నాలుగైదుగంటలకాలములో రచింపబడినట్లు ప్రథమముద్రణమందలి పీఠికవలనఁ దెలియవచ్చుచున్నయది. గ్రంథకర్తలు శ్రీతిరుపతివేంకటేశ్వరకవుల శిష్యులను నభిమానముతోనే వారి కోరికపై నీగ్రంథమును నాపత్రికయందుఁ బ్రచురించుట కియ్యకొని యిప్పటికి సంవత్సరముక్రిందనే పరిగ్రహించితింగాని యిప్పుడు నవి మర్శముగ గ్రంథ మామూలాగ్రముం జూడనైతిని, సంవత్సరము నుండియు నిది ప్రచురించుట కవకాశము దొరకమి నూఁగకుండి ప్రకృతము ప్రచురణమునకుఁ బాపుటకై యెత్తివ్రాయఁ గొన్ని సంశయములు కానవచ్చినను గన్యావిక్రయరూప దుర్వ్యాపారుల కొకింత శాసకమైన గ్రంథమై బహుకాలమునుండి నేనుగూడ వ్రాయఁదలఁచినవిషయమగుట శీఘ్రకాలములో సాధ్యమయి నంతవఱకు నొకింత మార్చివ్రాసితి. ప్రథమమం దాశుధారలోఁ బూర్తి చేయఁబడినదైనను ద్వితీయముద్రణమున నొకింత మార్పునుబొందించియే యిచ్చిరికాని గ్రంథము నేఁసరిగ సంస్కరించుకొనరో మనకుఁదెలియదు. స్వల్పాంశము లేవియెట్లున్నను విషయము చాలమంచిదై ధారయు రసమును గలకవిత్వమగుట సనాతనధర్మానుయాయులు చాల శ్రద్ధతోఁ బఠింపఁదగినగ్రంథమనుటకు మాత్రము నిస్సంశయము.

జానపాటి పట్టాభిరామశాస్త్రి
ఎడిటర్
అభినవసరస్వతి

శ్రీదక్షిణామూర్తయేనమః

కన్యావిక్రయము

—○:o:○—

సీ॥ శ్రీభామినీశ రాజీవాసనప్రము
ఖామరస్తుతులచే నలరువాఁడు
జ్ఞానముద్రా సుపుస్తకవల్లకీ జప
మాలలు కేల్దమిం గ్రాలువాఁడు
సారవిహీన సంసారవారిధినీఁదఁ
గాంచు భక్తావళిఁ గాచువాఁడు
తప్తహేమచ్ఛాయఁదనరు జటాజూట
మున నిర్ఝరాపగఁ బూనువాఁడు
చిన్నరేతేనిఁ దల నిడుకొన్నవాఁడు
చక్కనౌ వెల్లగిబ్బను నెక్కువాఁడు
అట్టి శ్రీదక్షిణామూర్తి యమలకీర్తి
శ్రీలొసంగుత వేంకటశివుల కెపుడు॥ 1

మ॥ అకటా!యీకలికాల మెట్టిదొకదా యన్యాయవృత్తిం బ్రజల్
ప్రకటశ్రీప్రతనస్వకీయవిమలవ్యాపారము న్బాఱఁదో
లి కృపావీక్షణదక్షులౌ స్వకులజాళిన్ దుర్గతిం జేర్చి నా
రకతప్తత్రపుపాత్రమందు నతితీవ్రవ్యాధినిం బొందెదర్॥ 2

సీ॥ తమకుమారునకిచ్చెదను నాకుమారికన్
వేయిరూపాయల నీయఁగలరె
తమకుమారునకిచ్చెదను నాకుమారికన్
లక్షనీయఁగలరె యాక్షణమున

తమకుమారున కిచ్చెదను నాకుమారికన్
బెద్దకానుల పేరు పెట్టఁగలరె
తమకుమారునకిచ్చెదను నాకుమారిక
నించుకభూమి మాకీయఁగలరె
వేయివల్కఁగనేల నాబిడ్డనిడుదు
ఋణముదీర్చుటకిపుడు మాకిష్టమైనఁ
జెప్పుఁడనుచును దమతమసిగ్గువిడిచి
పలుకుచుందురు కన్నె చేఁ బ్రదుకువారు॥ 3

ఉ॥ రొక్కమొకండెముఖ్యమని రూఢిగ నాత్మఁదలంచి కన్నియన్
జిక్కులఁబెట్టఁ దాల్మినిద్యజించి శతాబ్దములుండినన్ సరే
వెక్కువవిత్తమిచ్చునొక వృద్ధవరున్ జగమెల్లఁజూచి వే
యొక్కమలాత్మునిచ్చెద రహో! తల లుర్వికి వంచ బంధుగుల్॥ 4

ఉ॥ కన్నెయనిచ్చి శుల్కమును గైకొని ప్రాణమునిల్పుకంటె నా
పన్నగదంష్ట్రినిర్గళితభంజనశీలవిషప్రవాహముల్
గ్రన్ననఁద్రావి నిశ్చలతఁ గాయముఁబాయుటపోయిగాని యా
కన్నెలవిక్రయించుటలకన్న నఘంబు మఱొండుగల్గునే॥ 5

శా॥ కన్యాప్రాణలతాలవిత్రులు మహాకాఠిన్యచిత్తుల్ సుతా
మన్యూద్దీపనకారణుల్ విగతసన్మానుల్ దరిద్రుల్ కృపా
శూన్యుల్ నిర్మలపుణ్యహీనులు ధనాస్తోకప్రమోదాఢ్యులై
కన్యావిక్రియవక్రజీవనులు లోకంబందు వర్తించెడిన్॥ 6

ఉ॥ కూలియొ నాలియో సలిపికొంచును బూడ్చుకొనంగరాదె యా
క్షాంతికావృతోదర విశాలగుహాళిని, లేక స్వేచ్ఛమై
పలికవృత్తి గైకొనఁగ న్యాయముకాదె, కటా సుతాక్రయం
బెఱుగ్రహింపఁగావలయు నిట్టిపనుల్ సుఖదాయకంబులే॥ 7

ఉ॥ కన్నెయనమ్మి యాధనము గైకొనినప్పుడుకూడఁ దృప్తికిన్
జెన్నునుగాంచలేని జడధీయుతు లాత్మతనూజలెంతయున్
బన్నములొందఁగా ముసలివాండ్రకునిచ్చుటకన్న మున్నగన్

గ్రన్ననఁ బ్రాణముల్ విడువఁగాఁ దగదౌక్కొ విషంబుఁ గ్రోలుచున్

తే॥ కుక్షినింపుటకింత వ్యాకులత యేల
కూడుగుడ్డలనోసఁగు సుగుణులు లేరె
ప్రాణములువిడువఁగ ద్వీపవటులు లేవె
యేలకన్యాక్రయంబు గ్రహింపవలయు 9

శా॥ విద్యాశక్తియు సాధుశక్తియును శ్రీవిద్వజ్జనాసక్తియున్
హృద్యంబైన యశోంకురక్తియు లసద్ధృత్యాంజనైర్మల్యమున్
సద్యస్సత్ఫలప్రదంబగు నిరాశావృత్తియున్ లేమిచేఁ
బోద్యత్ జ్ఞానముగోలుపోదు రనిశంబుం బుత్రివిక్రేతకుల్॥ 10

మ॥ జనకుండే తమమంచిచెడ్డల గణించంజాలువాఁడంచు నా
త్మను విశ్వాసముఁ బూనుకన్నియలు ఖేదం బెంతయుంబొంద వృ
ద్ధునిచేతన్ మెడలోనవారలకుఁ దంతుంగోరి కట్టింప న
మ్మినద్రోహంబును జేయువాఁడనుచు నెమ్మిన్ రోయరేధీవరుల్॥ 11

ఉ॥ తనుజల నమ్మినట్లయిన ధారుణియందున నల్పసౌఖ్యముల్
గనెదరు,నారకంబున నఖండపరేతవిభుప్రకింకర
స్వనదురు వేత్రతాడనకశాహతిమ్రగ్గద,రల్పసౌఖ్య మే
యనువో ప్రభూతకష్టమొ బుధాదరణీయమొ యాత్మ నెన్నుఁడీ॥

చ॥ మనమునఁ గోపమందకుఁడు మమ్మిటుదూషణచేయునాయటం
చును,సుతనమ్మటన్ మిగులఁజొప్పడులాభముగాంత్రుగాక,యిం
దున నిక నేని మీరిటుల దుష్టపుఁగృత్యము లూనకుండుగా
త,నయముగల్గి శ్రేయము సుతాక్రయజీవనులార!పొందుఁడీ॥ 13

కం॥ స్కాందపురాణాంతర్గత|ముం
దుష్కృతబృందహారము బుధవరులకు నా
నందకరంబునుజాఁడిదానిం
దెలిఁగించెదమువినుడి నేమమొలర్పన్। 14

కం॥ ఆరయ ద్వాపరమందు సు|వీరుండనువంగరాజు విగతనయుండై
ధారుణిఁబరిపాలించెను| గూరిరాత్మందనుచుజనులురూఢిగఁబల్కన్

సీ॥ గొప్పవాఁడనుచుఁ దనుగోవిదు లేగిన నీచవృత్తిని వారిఁ జూచువాఁడు
రాజనిదర్శింపఁ బ్రజలురా బైటికి భృత్యులచేత నఁ పించువాఁడు
దాతియంచును పేదలేతేరఁ గాసైనఁ గేలనుంచక పైకి గెంటువాఁడు
న్యాయకర్తయటంచు న్యాయమున్ గోరంగఁ గట్టిపుల్లింగముల్ వెట్టువాఁడు
శ్రుతి యుండుగదాయంచు జనము వేడ
నాజ్ఞ కౌశాతకినిబోలె నాహ్వయంబు
సార్థకముగాక యుండు నృశంసకుండు
కృతఘ్నుఁడును వంచకుండు నాక్షితిధవుండు॥ 16

తే॥ ఎంతశక్తియునుండిన నేమిఫలము
ఎంతయైశ్వర్యముండిన నేమిఫలము
పరుల కుపకృతిగాదేని, పాముపడగ
మీఁదమణియుండినంత నేమిఫలమొదవు॥ 17

తే॥ మానవాధిపుఁ డధికదుర్మార్గచరుఁడు
నుతికిమీఱిన గణపతి యతని పడఁతి
ముండ్లతోఁగూడిన గులాబిపువ్వుపోల్కి
నలరెనిరు పురదాంపత్య మవనిలోన॥ 18

సీ॥ అతినవకన్నులతీరు శతపత్రముల గేరుఁ
జెలమోము మించు వెన్నెలహసించు
అనబోఁడికెమ్మోవి యమృతంపుదీవి యా
రదనిదంతాలి కుందముల పాళి
కలికిఫాలంబు రేకలువ రాతుల్యంబు
కంబుసామ్యంబు శ్రీకంధరంబు
కమలాక్షి పాలిండ్లు గబ్బిబంగరుగిండ్లు
వనితకు మధ్యగన్పానఁగ మిథ్య
హేమరంభాప్రభాకార మింతియూరు
లబలపాక్కిలియెన్న సోయగపుఁబొన్న

యాపెకరములు మిగులశోభాకరములు
భామపదములు మంగళాస్పదము లరయ॥ 19

ఉ॥ ఇట్టిమహాసురూపయగు నింతినిగూడి యనంగరాజ్యమున్
బట్టముగట్టుకొంచు విభవమ్మననుండఁగ దైవికాజ్ఞచే
జట్టుగవచ్చిజ్ఞాతులు ప్రజాధవుఁడౌటయు వంతనొందఁగన్
రట్టడిఁజేసి తత్క్షణమ రాజ్యములాగిరి నిర్భయంబుగన్॥ 20

మ॥ సిరిసంపత్తులుగల్గునప్పుడు మనస్సీమన్ విచారింప రీ
శ్వరు నేనిందలపోయ రాత్మనయమున్ సామ్రాజ్యవిస్తారజ
న్య రజోభారముచేఁ గపోలముగ దానస్రావసంపత్తిఁ గే
సరినింజూడని సింధురాజమువలెన్ క్ష్మాపాలకుల్ దుర్మతుల్ 21

తే॥ కాలమాసన్నమగునెడఁ గర్మఫలము
లనుభవింపకతప్పని వవనిలోన
అటుల దాయాదహృతరాజ్యుఁడయి సుధీరుఁ
డడవికిఁబ్రయాణమయ్యె నాపడఁతిఁగూడి॥ 22

ఉ॥ ఈదినమెంతదుర్దినమొ యీవిధినిప్పుడు చిత్రమొుంద దా
యాదులు రాజ్యమంతయు రయంబునఁ గైకొనిరంచు నాత్మలో
ఖేదములుప్పతిల్లఁ గనెఁ గీర్ణకిసాంరిపాలపాలమున్
మోదితకీరజాలమును భూరిమృగాళివిశాలమౌవనిన్॥ 23

సీ॥ పైఁడిమంచముమీఁదఁ బండుకొనుతొయ్యలి
కొండబండలమీఁదఁ బండుకొనియె
కలువఱేకులఁద్రొక్కఁ గమలెడుపద్మాంగి
కంటకయుక్తమార్గములనడచె
ఇష్టభోజ్యాన్నంబు లిచ్చగించెడిభామ
వనకందమూలముల్ తినుచుండె
బలురత్నఖచితభూషలధరించెడిలేమ
పర్ణాదిభూషణావళులఁదాల్చె

భూధవాజ్ఞాపితయగుచుఁ బుణ్యకాంత
యకట! యత్యంతకష్టంబులైనయట్టి
పనులఁ జేయుచునుండెఁ దాపసులగుంపు
స్వాంతముననఁ జింతనొంద నవ్వనములోన॥ 24

తే॥ ధాన్యమెండుటకయి తదాధారమైన
పాత్రమును నెండునటుల నాపరమదుష్టు
తోడఁబరితాపమొందు నాతోయజాక్షి
ధరఁ బతివ్రతయన నిట్టి తరుణిగాదె॥ 25

చ॥ విలువగలట్టిచీరెలును వేలకు వేలు ఖరీదుగల్గు భూ
షలును బరిమళంబు వెదఁజల్లెడు చందనపుష్పమాలికా
వలులనొసంగునాథులను బజ్జకుఁ జేరిచి యీాయ లేనిచో
నలిగెడు కాంత లెన్నటికినైనఁ బతివ్రతలౌదురే ధరన్॥ 26

తే॥ ఇద్దిగృహమున నున్నది యిద్దిలేద
టంచుఁ బలుక దెన్నఁడు నాయమలచరిత
కలియొ గంజియొ త్రాగుచుఁ గలుగువస్తు
వులనె కాలమ్ముఁ గడపుదు రలఘుమతులు॥ 27

ఉ॥ ఈవిధినుండ నయ్యడవినే బహుకాలముఁ గష్టమొందుచున్
ఆవనజాతలోచన కుచానతగాత్రి మహాగుణాఢ్య సా
ధ్వీవనితాకులోత్తము సువీరువిలాసిని వొందె గర్భమున్
భావజుఁ జేగటారియన బాల మిటారిని గాంచె వేడుకన్॥ 28

క॥ ఆపుట్టినకన్యక శోభాపూర్ణతఁదనర మిగుల భాసిలి నిత్యం
బేపారు శుక్లపక్ష ని। శాపతికల యోయటంచు జను లెంచంగన్॥ 29

సీ॥ నీరజంబులనైన నిరసించు చేతిలోఁ
బాలాశదండంబు పరఁగుచుండ
కమలశత్రునితోడఁ గలహించుమోమున
బూదిరేఖలుమూడు పొలుపుగాంచ

అల కవాటము నైన గెలుచువక్షంబున
జందెంపుఁబోగులు చంచలింప
భవతిభిక్షాందేహి వాక్యంబు మొగమున
మించు తేజంబుఁ బొందించుచుండ॥
చేతియందునఁ జిఱుచెంబు చెలఁగుచుండ
దీప్తమగు బ్రహ్మమయమైన తేజమునఁగ
వేదపారాయణముగొప్ప వెలుఁగుఁజూప
వటుఁడుచనుదెంచె నారాజవాసమునకు॥ 30

ఉ॥ వచ్చి సువీరుగీమునకు వాకిలియందున నాడుచుండు నా
మచ్చరి రాజపుత్రికను మంజులగాత్రినిఁ జూచి డెందమం
దెచ్చుగ మోహమంది యట నేమియుఁదోఁపక మాటిమాటికిన్
అచ్చపలాక్షిఁజూచియతిఁ డాత్మను వర్ణన సేయు నిట్టులన్ 31

సీ॥ పల్లవాధరి మోవిపానకమానక
గౌరవంబును బొందఁగల వెరదము
లంభోజలోచన రంభోరులొందక
గౌరవంబును బొందఁగల వెనఖము
లన్నులమిన్న కుచాద్రుల నెక్కక
గౌరవంబులు బొందఁగల వెకరము
లంబుజగంధి గండంబు చుంబింపక
గౌరవంబును బొందఁగల వె పెదవు
లతివ వాక్కులువినక యె శ్రుతులు పొందఁ
గలవె గౌరవమకట! యీనలువ చెలువ
చెలువురూపునుసృజియించె, చిలువతేని
కైనఁ దరమానె పొగడఁగా మానితముగ॥ 32

చ॥ అనుచులతాంగిరూపమును నాత్మను వర్ణనసేయుచుండ నా
జనపతివచ్చి యావటునిచక్కదనంబును జూచి "ఓయీ! యీ

వనమున కేమిహేతువున వచ్చితి? వెవ్వఁడ వీవు? " నా న నేఁ
మనమున మోహమొంద ననుమానము లేక వడుంగు రాజుతోఁ ॥

చ॥" నరపతివర్య! నేను మునినందనుఁడన్ , నిగమాగమంబులన్
గరముఁ బ్రశంస్యుఁడన్, వటుఁడఁ, గాపురమివ్వనినాకు, భిక్షకై
యరుగుచు నీసుతం గనితి, నప్పటినుండి మదీయచిత్త మీ
సరసిజనేత్రిపైఁబడియె, చయ్యనఁ బుత్రికనిమ్ము నెమ్మిమై "॥ 34

చ॥అనగను వీరుడిట్లనియె, " నయ్య! దరిద్రుఁడ నేను, విత్తముల్
గొనియిటులిచ్చియిత్తఱిని గూఁతుని భార్యగఁ గొ " మ్మటంచనన్
మునివరపుత్రుఁడిట్టులనె మోహము పెంపునుబొంద, "భూధవా!
ధనమున కేమి యిచ్చెదను దామరసాక్షిని బెండ్లిసేయుమా "॥ 35

చ॥అనుచును వీరునాజ్ఞగొని యావటుఁడేగెను నర్మదాతటం
బునఁ దపమాచరించి సుతపోమహిమమ్మున జాలవిత్తముల్
గొనియెదనంచు నమ్మకముగూర్చి, యనంతర మా నృపాలదు
ష్టునిసతి యిక్కథన్ విని కడున్ నయముల్ భయముం బెనంగొనన్॥

చ॥పలికెను రాజుతోడఁ, "దమవంటి మహాత్ములకేను జెప్పఁగాఁ
గలనె, సుతాక్రయంబు నరకంబిడునంచు వచింపుచుండఁ బె
ద్దలవలవింటఁగాపున యథావిధినుండుటచేత నెల్లవా
రలకులభించు శ్రేయము, తిరంబగుకీర్తికూడఁగల్గెడున్ 37

ఉ॥ ఎక్కువసౌఖ్యముం గలుగు నిట్టులఁ జేయనటందురా? మితం
బెక్కడ సౌఖ్యవారిధికి, నీవనసీమను గందమూలముల్
బొక్కుచు నిట్లు కాలమును బుచ్చఁగ నిద్ది సుఖంబుగాదె, పెం
పెక్కెడుగాదె త్రుంచినను నెప్పుడు వాంఛలు బ్రహ్మదండినాన్॥

మ॥తమపైనుండిన చన్వుచేత నిదమిత్థంబంచు వాక్రుచ్చినా
ను మహాత్మా! మఱియొక్కరీతి మనమందుం(గాంచఁ)బోకయ్య
నిక్కము మీపాదములాన"యంచుబలుకంగం గించిదుద్రిక్తకో"
పమనస్కుండయి భార్యతోడ నిటులంబల్కుం గఠోరార్భటిన్ 39

చం॥ "తగుదునటంచు నాకిపుడు ధర్మము చెప్పఁగ వచ్చినావె, లో
నగరె విచిత్రమంచును వినంగను లోకులు, చాలుచాలు నో
మగువరో! ధర్మశాస్త్రముఁ బ్రమాణము చేసి నటింపఁ గుక్కపి
ల్లగలిగెనందు, రిట్టులఁ బ్రలాపములాడెద వేల చెప్పుమీ॥ 40

చం॥ అలఘుసుఖంబుఁ గల్గునమయంబున వద్దనునట్టి మందభా
గ్యులుగలరే, శ్రుతుల్ స్మృతులు నూర్జితకీర్తి సమార్జనక్రియా
స్ఖలనము సేయ నప్పుడె వికస్వరచిత్తులు పాటిసేసెడిన్
దులువలొ ధర్మశాస్త్రములతోఁడనె చేసెద రన్ని కార్యముల్॥ 41

ఉ॥ శంఖధరుండుగాని గిరిజాపతిగాని విధాతగాని
శృంఖలితత్వమేర్పడఁగ స్వీయసమర్థతఁజూచియే శ్రుతి
ప్రేంఖణమాచరించెదరు, వీరలుపూజ్యులొకో, శరీరమా
ద్యంఖలుధర్మసాధనమటంచును మాత్రము పల్కవే స్మృతుల్ 42

తే॥ ఏదియెట్లైనఁగాని నే నీకుమారి
నమ్మెద"నటంచుఁ బల్కెడు నంతలోన
వటుఁడు చనుదెంచి యారాజవాసమునకు
ద్రవ్యమంతయునిచ్చె సంతసమువిూఱ 43

చం॥ ముదమునుబొంది డెందమునఁ బుత్రికఁ బాఱునిబిడ్డకిచ్చి త
త్సదనమునన్ వివాహవిధినల్పి కొమారితనంపిభర్తృశోఁ
కదలిక లేనిసౌఖ్యమును గాంచుచునుండఁగ నంతలోన భూ
మిదయితుభార్య వెండియును మేటికుమారికఁగాంచె వేడుకన్ 44

ఉ॥ కూఁతునుజూచి నాకునిఁక క్షుద్రతఁదీర్పను బుట్టెనీమె, నం
భూతపురాణపుణ్యమున భూరిధనమ్ములభించునాకు, నీ
నాతినినమ్మెదన్ బహుధనమ్ములనొసంగెడివారికంచు నా
భూతలనాథుఁ డెంతయును బూర్ణముదంబునుబొందెనత్తఱిన్ 45

శా॥ "బ్రహ్మైవాస్మి శివోహ"మంచుఁ గరముల్ భాషింపుచుం గేవల
బ్రహ్మజ్ఞానపరాయణుండు గతపాపస్తోముఁ డుద్దాముఁడున్

బ్రహ్మణ్యప్రవరుండు నుండి యనుకంపాహీనదీనాథుఁడున్
జిహ్మప్రక్రియ వీతరాగి యతి వచ్చెన్ నర్మదంజూడఁగాన్ 46

శా॥ తద్దేవాలయమందు నొక్కగుడిసెం దా రావమాయుక్తునిన్
తక్షుద్రుం బాపు సుహీరుఁ జూచుచు యతీశుండిట్టులం బల్కె బల్
భద్రార్థంబులొసంగ "నోయి! యటవిన్ వాసింపనే హేతువో
తద్దామామణితోడఁ దెల్పు"మన నా ధాత్రీశ్వరుండిట్లనున్ 47

మ॥ "యతినాథోత్తమ! వంగదేశమున కధ్యక్షుండ, నా పేరు భూ
మితలంబందు సుహీరుఁడంచు, కల స్వామిద్రోహియౌ దైవ మీ
గతి దాయాదులచేత రాజ్యమును లాగం జేయఁగా నిట్లనే
నతికష్టంబులఁ బొందుచున్ వనములో నావాసముం జేసితిన్ । 48

తే॥ పుత్రిశోకంబుతో సరిపోలుశోక
మిలను దారిద్ర్యమును బోలునలఘుకష్ట
మెచట వెదకిన లేవు, నేనిటుల లేమి
వ్యసనమును బొందుచుండ నోయతివరేణ్య!॥ 49

ఉ॥ తాపసపుత్రుఁ డొక్కఁడు ముదంబున నాదుల నూజఁ జూచి లో
లోపల మోహమందుచును లోలుపతన్ ననునిట్లు పల్కె, "నో
భూప! ధనంబు నిచ్చెదను, బుత్రిక నీయను నిశ్చయింపుమా
నాపయిఁ బ్రేమనుంచుచు ననారతమీవు ముదంబునొందుమా"50

మ॥ అనఁగా నాకును డెందమందున సమందానందసందోహమున్
జనియింపంగ మదీయపుత్రికను బల్ సౌఖ్యంబుగా నిచ్చి యీ
ధనముం బొందితిఁ గాన నింతదనుకన్ దారిద్ర్యమే సున్న, యీ
తనయారత్నముఁ గూడ నిచ్చెద మహాత్మా! యీ ధరామండలిన్ ॥51

చం॥ చెలువుగఁ బంచదారఁ దినుచిల్క హలునూయుపు నెక్కువానిమం
జులతయు లేకపోని దయ సుంతయు నాత్మను లేకపోని ని
ర్మలమగుకీర్తియున్ మఱియు మంచిప్రవర్తన లేకపోని యీ
యిల సుఖశాంతి పోని ధన మెక్కువ నిచ్చెను వానిఁ జెప్పుమా ॥ 52

చం॥ అనయతినాథుఁ డిట్లనియె "నక్కట మూఢుని రీతి నీవు నీ
పని నొనరింపఁ బాడియె, శుభంబె సుతాక్రియ మృతిచేత జీ
వనమును జేయువార లపవర్గముఁ జేరుదు రెంచి చూడఁగ వే
మొనయక యిట్లు చేయుటది యెందుకి సౌఖ్యము నిచ్చుఁ జూవరా!॥ 53

కం॥ కన్నియ నమ్ముధనమ్మునఁ
గ్రన్నన దేవర్షి పితల కార్యమ్ముల సం
పన్నత నెవ్వఁడు చేయునొ
యన్నరు శపియింత్రు పితరు లనపత్యునిగాన్ 54

శా॥ ప్రాయశ్చిత్తము చెప్పమందురిల నేపాపాత్ములైనన్ బుధుల్
ఏయే హేతువునో సుతాక్రియముపై సృష్టింపరో మాధవా!
మాయాదివ్యసుఖంబు శాశ్వతము సుమ్మా! స్థైర్యమై దేవతా
గేయంబౌ గతిఁ బొందఁ శక్యుఁడవు సూక్తిన్ విన్నచో వేగమే॥ 55

ఉ॥ ఇమ్ముగ విప్రవర్యులకు నిచ్చి వివాహము చేయుమయ్య యుత్తో
త్తమ్ముగ నీదు రెండవ సుతామణి నీపితృదేవతల్ ప్రమో
దమ్మును బొంది డెందమునఁ ద్వత్కులమంతయు వృద్ధిసేసి ని
త్యమ్ము భృశమ్ము శమ్మిడుదు,, రంచును బల్కఁగ రాజునిట్లనెన్॥ 56

సీ॥ కల్లనెఱుంగఁడు కద హరిశ్చంద్రుండు
చండాలునకుఁ గూలి సలుపలేదె
న్యాయవంతుఁడెగద నలమహీనాథుండు
కాంతావియోగమ్ము గాంచలేదె
నిత్యదానక్రియా నిరతుఁడు కద నృగుం
డూసరవెల్లిరూపొందలేదె
ధర్మవంతుఁడె కదా ధర్మరాజను వాఁడు
వనివాసము చేయఁ జనగలేదె
ద్రవ్యసంపాదనము సేయఁ దలచి ద్విజులు
శ్రుతులు స్మృతులంచుఁ బేర్వెట్టుచుందు రరయ

నక్కఱకువచ్చునే ధర్మమొక్కపనికి
నైన యోజింపు మాత్మను యతివరేణ్య!॥ 57

ఉ॥ దానము ధర్మముం దపము దాంతియుశాంతియుము క్తినూ క్తియుఁ
మానము జ్ఞానముఁ నిరవమానము మౌనముచేఁ బ్రయోజనం
బౌనె ధరఁ నిజంబు ననయంబు మనంబు ముదంబుడంబుగా
నూనుచునుండ భోగియగునుత్తమమానవుఁడే సుధన్యుఁడౌ"॥ 58

కం॥ అనవిని మునియిట్లనె నా.
జనపతితో వసుమతీశ! చయ్యనవినినా
మనమున ముద మొనఁగూర్పుమ
వనజాక్షుఁడునీకు నిఖిలభాగ్యము లిచ్చుఁ॥ 59

సీ॥ తనకళేబరము యాచన మొనరించు జే
గకు నిచ్చి శిబి కీర్తిగాంచలేదె
ఘనుఁడగు దుర్వాసముని పాదహతికోర్చి
యంబరీషుఁడు సుఖమందలేదె
కూలిసేయుచు గుణశాలి పురూరవుం
డఖిలభాగ్యంబుల నందలేదె
దావాగ్ని చేత సంతాపమునంది యా
(యటవియెల్లను ఫలింపుటయుఁగనమె)
జ్ఞానులగువారు ముందు కష్టములకోర్చి
పూనుదురు వెన్క గొప్పసౌఖ్యానుభవము
ధర్మపవజయతియంచుఁ దలఁచుమయ్య
కన్యకాదానమునఁగోర్కె గాంచుమయ్య"॥ 60

కం॥ నావినిమునితోనిట్లనె। నావసుధాధిపుఁడు "మునివరా! వినుమానా
భావముధర్మము నొప్పదు।జీవించెదఁగన్యనమ్మిశీఘ్రము మెచనుమా"॥ 61

ఉ॥ అంతటఁజింతనొంది మనమందున నాముని నర్మదానదీ
ప్రాంతము వీడి యేగెను స్వవాసముకై, కుటిలుండు రాజు తా

నంతమునొందె, నంతటిబలాఢ్యుని కేని కృతంబుతప్పునే
యంతకుబంట్లువచ్చిరి మహాభయకారణదేహధారులై॥ 62

సీ॥ కడిఁది పట్టుపగిళ్ళఁ గానిచీకటి కోన
ములఁజేయు కాయకాంతులు చెలంగ
సంహారములకు సంసారమ్ములే కాఁపు
రము సేయు ముఖకందరమ్ములలర
దర్శించుమాత్రఁ జిత్తము నొచ్చఁజేయు న
కాళికరాళ దంష్ట్రములుదనర
సర్పవృశ్చిక నివాసమె ప్రయోజనముగాఁ
గలిగిన వృషరోమములు చెలంగ
వాడిగల్గినగోళ్లకుఁదోడు భిండి
వాలకరవాలప్రముఖాయుధాలువఱల
హుంకృతులఁజేయు యామకింకరులను
జూచిచింతించునిటుల నాక్షుద్రనృపుఁడు॥ 63

మ॥ అకటా! యెంతయదృష్టహీనుఁడనొ నాయౌన్నత్యముంగోరి మా
మకరోషామణియున్ మదీయగతజన్మప్రాప్తపుణ్యంబునన్
సుకృపాదృష్టినివచ్చినట్టియతియున్ సూక్తుల్ వచింపన్ గ్రహిం
పకయుంటైతి, భువిన్ " భవంతి భవినోభావా " యనంగల్లయే॥ 64

శా॥అయ్యో! పాశము వేసికంఠమున న్యాయంబేమియున్ లేక నా
కుయ్యాలింపకలాగుచుండిరి కడుంగ్రోధాగ్ని దీపింప, నే
యయ్యల్ సత్కృపఁదాటఁజేయఁగలరీయాపత్సముద్రంబు, నే
మయ్యెన్ నాదుగృహంబు, నేమయిరొ భార్యాపుత్త్రికాపుత్త్రకుల్॥

చం॥కృతసుకృతప్రదుష్కృతము లే తన వెంటనువచ్చు, గేహమున్
సుతలును సూనులుం దనదుసుందరియుం దన వెంటరారు, జీ
వితుఁడయియున్నకాలము నె పెంపుగఁ బుణ్యము సేయకిట్టులన్
గతజలసేతుబంధనముగా మదిఁజింతిలు టేమిలాభమో॥ 66

సీ॥ సలసలగాఁగుసీసమ్ము దప్పికేఁగాఁగ
మల పలలము లె జేమనముగాఁగ
నడునడుమని గడగడ వడఁకించు వా
క్యమ్ములే కర్ణ పేయములుగాఁగ
భగభగజ్వాలఁ బ్రజ్వల దయస్తంభ సం
శ్లేష మే ప్రియగాఁగిలింతగాఁగ
రక్తప్రపాను రక్తనానాపక్షి
సముదయమే సహచరులుగాఁగ
వినినమాత్రనె మన మతిభీతినందఁ
జేయుకష్టంబులన్నియు స్వీకరించి
యగాసుఖీయఁడు యముపాలికరిగెనహహా!
కర్మఫలమును దప్పింగఁగా వశంబె॥ 67

ఉ॥ ఆయమధర్మరాజు విదితాఖిలభూపచరిత్రుఁడై మహీ
నాయకుతోడఁ బల్కెఁ నరుణవ్రిభఁజిమ్ముచునుండ నేత్రముల్
“ఓయి! మృదూక్తిచేత ముని యొప్పుగఁజెప్ప నిరాకరించి తే
పాయకనీవునిష్ఠ డసిపత్రిము పాపలవిత్రి మొందుమా”॥ 68

చం॥యమపతియాజ్ఞనొందిభటు లాకుటిలాత్ముని బట్టికొట్టి వే
గమ యసిపత్రనామనరకంబునఁ ద్రోసిరి, తత్సుపీరవం
శమునజనించిరెయొక్కఁడుఁడు జన్మము లెన్ని యొపన్ను చుండి లో
కము శ్రుతికీర్తినాఁ బిలువఁగా విలసిల్లుచునాతఁ డత్తఱిఁ। 69

శా॥ సోపానంబులుగాఁగజన్మములు తత్స్వర్గంబునంజేరె, సం
తాపంబొంద సుపీరపాపమున దూతవ్రాతముల్ వేగ ని
ష్పాపుండౌ శ్రుతకీర్తిఁ దెచ్చెదనుచుఁదాఁ బంపెఁ యముండంత, సు
దీప్తక్రోధమునొందిబట్లు శ్రుతికీర్తింబట్టె రాహాయనఁ॥ 70

కం॥ శ్రుతికీర్తి మనమునందున
సతులిత ధైర్యమ్ముమూని యముసకునసియొ

"చతురతనిట్టుల శమనా!
మతిమంతులకిదియతగుట మహిలోఁగలదే॥ 71

సీ॥ అగ్నిసాక్షిగవివాహము నేసికొనుసతి
నేకాని పరసతి నేనెఱుంగ
దేహియం చర్థిసమూహంబు వేఁడఁగ
(నెంతేనియిఁకపంపించి) యెఱుఁగ
పదిమందితోడ సాపాటు నేసితిఁగాని
చెలఁగి (యొక్కండనై) చేసియెఱుఁగ
జన్మంబులన్ని సంపన్నతఁ జేసితిఁ
గాని (లోపంబించుకేని) యెఱుఁగ
కలను (నేని) యబద్ధంబుపలికియెఱుఁగ
మంచివారలనెప్డు దూషించియెఱుఁగ
నిట్టిగతినొందఁగారణ మేమొ చెప్పుమ
విహతజంతుసమూహ! యోమహిషవాహ!"॥ 72

మ॥ శ్రుతకీర్తిరతవాగ్విలాసములు తచ్ఛ్రోత్రంబులన్ నాటఁద
త్పితృనాథుండిటుపల్కె, "నోయి! శ్రుతకీర్తి! సద్గుణా! నీదుసం
తతిజన్మించి సువీరనాముఁడొకఁ డాత్మప్రాప్తగర్వంబునన్
సుతనమ్మెన్ మునినాథపుత్రకున కీచోద్యంబునున్ వింటివే॥ 73

చ॥ కనుక నెనీవునిప్డు నరకంబును బొందితి" వంచుఁ బల్కనా
జనపతివంశజుం డిటువిచారముచేఁ బలుకంగఁ జొచ్చె, "నో
యనఘుఁడ! నాకెటుల్ దురితమంతయు నంతమునొందుఁ జెప్పు" మం
చనవినియాయముండు తనయాత్మ దయాళుతనొంద నిట్లనెన్॥ 74

చ॥ "విను మదిఁ జింతనొందక సువీరుని రెండవపుత్రికన్ లస
ద్వినయవిధేయతాదిగుణవిస్తృతకీర్తికినిచ్చి పెండ్లిచే
సిన నిదితప్పు" నంచనఁగఁ "జిత్త" మటంచును నర్మదాతటం
బునకుఁ జనెన్, మహాద్వచనముల్ జవదాటుదురే సుధీవరుల్॥ 75

ఉ॥ చేరి సువీరుభార్యఁగని చిత్రచరిత్రమునంత చెప్పి యా
తీరమువీడి యొక్కపరదేశముఁ జేరి యటన్ వసించి యొ
ప్పారుగొనమ్ములందనరు పాటుని నొక్కనిఁజూచి "సుందరా
కారుఁడు సద్గుణంబులునుగల్గువరుం డిటనుండెనే బుధా!"॥ 76

ఆ॥ అనుచుఁబల్కవిప్రుఁ డతనికినిట్లను
"గ్రామమేది? నీదునామమేది?
యెవరవీవు" నా క్షితీశుంబుఁబల్కను
నతనితోడఁ జరితమంత వేగ॥ 77

క॥ నావినిభూసురుఁడప్పుడు। భూవిభునకుఁ జెప్పఁదొడఁగె మోదముతో "సం
భావితుఁడిప్పురనాథుం। డీవసుధాధిపుని నెన్న నెవరితరంబా"॥ 78

సీ॥ అళులగుంపుల పెంపు నణఁగింపుజిగినింపు
చొక్కంపుఁగురులచే నిక్కువాఁడు
చిల్కకల్కిహుమాయిఁ జీకాకుపడఁజేయు
మిసమిసలాడు నెమ్మోమువాఁడు
ఇందునియందంబు చిందఱవందఱ
పొందించుమోము పసందువాఁడు
మీలజాలంబును మేలమాడువిశాల
మైయొప్పు నేత్రద్వయంబువాఁడు
న్యాయమార్గంబుదప్పక నడచువాఁడు
పరుల కుపకారమున గట్టిపట్టువాఁడు
ఖలులశిక్షఁ గంకణమునుగట్టువాఁడు
దేవదత్తుఁడునాఁగ వర్తించువాఁడు॥ 79

ఉ॥ చారుల నక్కడక్కడకుఁ జక్కనిచుక్కను దెండటంచు నా
భూరమణుండుపంపఁగను బోయినవారలుగాంచలేక నేఁ
డూరికిఁ జేరి" రంచనఁగ నొప్పగుకల్కిఫొటోనుజూపి 'యా
పాటుని వెంటఁ బెట్టికొని పార్థివుఁ డేగెను రాజుచెంతకున్॥ 80

ఉ॥ పోయి పురోహితుండు పువుబోణిపటంబును జూపి "సిరి సం
స్త్వాయము నర్మదాతటమునంమననున్నది" యంచు మేదినీ
నాయకుతోడఁ దత్కథ మనంబు ముదంబును బొందఁ జెప్ప నా
పోయగ(మెల్లజూచి పడి చోద్యము చేసెను దానివర్ణనల్॥, 81

మ॥ మొగమా యాతొగజేనినవ్వు, బొమలా పూవిల్తుసింగాణులో
సొగసౌ నాసికమా తుపాకి, వనితా శ్రోత్రంబులా శ్రీకృతుల్
నగవా బల్మగత్రాలమించుఁ, గనులా నాళీకములోల్వాలు, సొం
పగుగుబ్బల్లలపీని చెప్ప దహహా! శూశ్లేషముం జే(తునో)॥ 82

క॥ అని కొంతతడవు మనమం
దున (వర్ణించుచుఁ) బురోహితునితో లగ్నం
బును (యోజించియు) శ్రుతకీ
ర్తినిబంపెను దత్ప్రియత్న రీతిని జేయన్॥ 83

ఉ॥ పిమ్మట దేవదత్తుఁడును బెండ్లికి వేగమె సేనతోడ ను
క్కుమ్మడిగా బయల్వెడలి కొండొకదూరము పోయి మార్గమ
ధ్యమ్మునఁ గంజపుంజము ముదంబు నొనర్చు మహాతటాకతీ
రమ్మును జేరి యొక్కశిబిరమ్మున వాసము సేసె వాసిగన్॥ 84

సీ॥ చంచలించెడు తమ్మిపంచల రాయంచ
లించగుమించుల సంచరించ
పంకజంబులఁ దేంట్లు ఝుంకారములుసల్పి
మకరందమాని భ్రమణము సేయ
నన్యోన్యమును బరిహాస మాడుచుఁ బోంట్లు
కలకలధ్వనుల గేళులనొనర్ప
మత్తగజౌఘంబు తత్తరంబున నీరు
గ్రోలి వప్రక్రీడ లీలఁ జేయ
పుష్పాదులఁజిమ్ము తెమ్మెర లొప్పగు నల
సౌరభాగారడిండీరనీరపూర

సారకాసారతీరవిహారమపుడు
భూమిపాలున కత్యంతముద మొనర్చె॥ 85

ఉ॥ బారులు(తీరి)గూడులకుఁ బక్షిసమూహము(లెల్లఁ)జేరె, నా
సారసవల్లభాశ్మములచాయలు జాఱె, మరీచికాపరో
ధారల పెంపుదీఱె, భువిఁ దమ్ములశోభలు నాఱె, నీరజా
ధారుఁడు తాఱె, లోలకుముదమ్ముల కాంతులు మీఱెనత్తఱిఁ॥ 86

సీ॥ పశ్చిమదిక్కాంత పతిచెంత కేగను
ధరియించు కెంబట్టుదట్టి యనఁగ
అంధకారమ్మను గంధగజమున క
లంకృతి సేయు పల్యాణ మనఁగ
అస్త్రాద్రియను రాజు మస్తకంబునఁ దాల్చు
దాసానిపువ్వుల దండ యనఁగ
కైరవప్రియసమాగమనలాలస నిశా
కల్పితహల్లక తల్ప మనఁగ
కృత్తమత్తగజాసురసత్తుఁడగుచు
తాండవోత్సవ మొనరించు చండికేశు
రక్తచర్మప్రదీప్తిసంపత్తి యనఁగ
నాకమందున సంజకెంజాయ యలరె॥ 87

తే॥ సమయమృగరిపు వంధకారమదకుంభి
కుంభతలమున బంజి చేఁగొట్ట వేగ
జలజలను రాలు మౌక్తికంబుల నపుడు
గగనవీథిని దారకాగణము లమరె 88

సీ॥ భువననాటకమందుఁ బురుషోత్తమునిచేత
లలిగ వెల్గించు గ్యాస్లైటనంగ
ప్రాగ్దిశారమణి తోరంపుఁ బేరిమమ్మునఁ
బూనిన వజ్రంపుఁ బోగనంగ

అమరు లౌషధమునకై వియద్భిత్తికిఁ
దద్దయునిడు వెన్నముద్దయనఁగ
శంకరారాధనసల్పుటకై భక్తిఁ
బాకారికొను పుండరీకమనఁగ
పుష్కరవితానమందునఁ బొలుపుగాంచు
పాదరసపాత్రినాఁగ విభాసమాన
మానుషాశేష భూరిసన్మానధామ
సోముఁడుదయించెనావ్యోమసీమనపుడు॥ 89

ఉ॥ అత్తఱిదేవదత్తుఁ డసహాయుఁడునై మలయానిలంబుచే
బిత్తరిజింకదాల్పలరువిల్తులవేదనచేఁ గృశించి తా
నుత్తలపాటుచెందిమది నోపక వారినిదూరి యానిశీ
దత్తటమందునే గడపదర్శితమయ్యెను వేకువంతటన్॥ 90

ఉ॥ చుక్కలడాలుమాసె, బరిశుద్ధతమై ద్విజరాజి స్నానముల్
చక్కఁగఁజేసి సంధ్యలనుసల్పుచునుండిరి, పక్కులెల్ల సొం
పెక్కఁ గులాయముల్ విడిచి యింపుగ శాఖల గానకేళులన్
బెక్కురుమెచ్చునట్లుగను నీటుగఁ జేయుచునుండె వింతగన్॥ 91

సీ॥ ఘనపదవీశ్యామకైరవమందున
రంజించు కింజల్కపుంజమనఁగ
ప్రాగ్దిశారమణికి స్వర్ణకారుఁడొసంగు
కనకమయంపు నాగరమనంగ
శుంభదైరావణకుంభప్రదేశస
ల్లలిత జాంబూలదకలశమనఁగ
లోలకాలవ్యాళఫాలభాగంబునఁ
దళతళమెఱయు రత్నంబనంగ
ఖండితసరోజినీమిహికాదృగంబు
పులను దుడుచుటకై కరమ్ములనుబంపె

నోయనుచు భువిసంశయ మొందుచుండ
భానుఁ డుదయించెఁ బూర్వదిగ్భాగమందు॥ 92

క॥ అంతటభూకాంతుఁడు తన। స్వాంతము నైర్మల్య మొంద స్నానాదులన
త్యంతాసక్తిని జేసి య। ఘాంతకునిను నిట్లు వేడె నంజలిధరుఁడై॥ 93

చ॥ ఉదయమునందు బ్రహ్మవని యుగ్రుఁడవంచ పరాహ్ణమందు దై
త్యదమనుఁడవంచు సాయమున దాసులు కొల్వఁగ ప్రేమతో సుఖ
ప్రదుఁడవునీవె సూర్య! యనివార్యపరాక్రమ! కర్మసాక్షి! స
మ్మదమున నర్ఘ్య మొందు మనమాన! ప్రభాకర! సద్గుణాకరా!॥ 94

సీ॥ దానోదకాసారలీన భృంగధ్వని
ద్విరదసంఘంబు ఘీంకరణమూన
రింఖానముద్ధూత రేణువృతాంబర
విలసత్తురంగ హేషలు చెలంగ
నిటునటు నాభీల హేలచ్ఛటాచ్ఛాయ
భటసమూహంబు విభ్రాంతి నొంద
మార్గనంసక్త సామంతపృథ్వీపాలు
లెలమిని గట్నంబు లిచ్చుచుండ
సరససంగీతశాస్త్రవిశార
వేద వేదాంతవిద్యాప్రవీణమతులు
వేశ్యకాంతలు దాసీలు వెంటనంట
దేవదత్తుఁడు వీడెఁ ద త్తీరమంత॥ 95

సీ॥ పాలకుండలఁ బెట్టి బట్టలఁ దలఁ జుట్టి
వడిగఁ దెప్పలనీఁదువారితోడ
పూని సరంగు చుక్కాని వేయ గడల
వేవేగఁ ద్రోయు నావికులతోడ
పశువుల నీటిలోఁ బడఁగొట్టి తోఁక చేఁ
బట్టి యీఁతలుగొట్టువారితోడ
సంజవికారు లై సఖులతో డింగీల

పై నెక్కి పో యెడు వారితోడ
రంగ దుత్తుంగ భంగ విహంగ సంఘ
మిథున కేళులు వింతగా మెలఁగుచుండ
ద్విజవరుల స్నానసంధ్యాదివిధులెసంగ
నర్మదానదిఁ జేరె నా నరవరుండు॥ 96

శా॥ ఆవార్తన్ శ్రుతకీర్తి సేవకులచే నావేదితుండై వెసన్
ఆవేశించి నృపాలు చెంగటకు నాహ్వానంబు రుం జేసి స్వీ
యావాసంబునుఁ జేర్చి వేదవరున కభ్యంగ మ్మునుం జేసి యా
త్తావిర్భూత ముదంబుతో నలిపెఁ గన్యాదానముల్ భక్తిగన్॥ 97

మ॥ కర మాశీర్వచనంబు భూసురులు వేడ్కన్ సల్పఁ బూఁబోండ్లు ప
ల్లైరముం జేతను బట్టి పాటలను హాళిం బాడ వాల్బావుపా
తరకత్తెల్ నటనంబొనర్పఁగను వాద్యంబుల్ కడున్ మ్రోయ సా
దరవృత్తిం దలబ్రాలు వ్రాసికొని రాధాత్రీశుఁడుం గన్యయున్ 98

తే॥ పంచదినములు తమకిచ్చ వచ్చినటుల
నిష్టభోజ్యాన్నములచేతఁ దృప్తినంది
బహుమతులనొంది సేనతోఁ బయనమయ్యె
దేవదత్తుఁడు పట్టపుదేవిఁ గూడి॥ 99

చం॥ పదపడి సూర్యనందనుని పాలికి నా శ్రుతకీర్తి చేరి త
త్పదచరుఁడౌసువీరునికి బాగుగ నా కథఁ జెప్పి దేవతా
పదవికి వెంటఁ బెట్టుకొని వైభవముగాఁ జని తద్దివంబునన్
గదలిక లేని సౌఖ్యములఁ గాంచిరి దేవతలున్ స్తుతింపఁగన్॥ 100

ఉ॥ ఆరయఁ గన్యకా క్రయము హైందవులందఱుఁ గ్లేశమందఁగన్
గారణ, మట్టికార్యమునఁ గల్గుదొసంగులఁ జెప్పనీకృతిన్
గారవముంచి యందఱును గాంచి యథావిధినుండుగాక, ప
త్కారుణికస్వభావమునఁ దప్పులఁ బ్రోతురు గాక కోవిదుల్॥ 101

ఇట్లు జంధ్యాల వెంకటశివకవులు.

పై నెక్కి-పోయెడువారితోడ
రంగదుత్తుంగభంగవిహంగసంఘ
మిథునకేళులువింతగా మెలఁగుచుండ
ద్విజవరుల స్నానసంధ్యాదివిధులెసంగ
నర్మదానదిఁ జేరె నా నరవరుండు॥ 96

ఆవార్త శ్రుతకీర్తి సేవకులచే నావేదితుండై వెసన్
ఆవేశించినృపాలుచెంగటకు నాహ్వానంబునుం జేసి స్వీ
యావాసంబునుఁ జేర్చి వే వరున కభ్యంగమ్మునుం జేసి యా
త్తావిర్భూతముదంబుతో నలిపెఁ గన్యాదానముల్ భక్తిగన్॥ 97

॥ కర మాశీర్వచనంబు భూసురులు వేడ్కన్ సల్పఁ బూఁబోండ్లు ప
ళ్ళైరముం జేతనుబట్టి పాటలను హాళింబాడ వాల్గాపుపా
తరకత్తెల్ నటనంబొనర్పఁగను వాద్యంబుల్ కనున్ మ్రోయ సా
దరవృత్తిం దలబ్రాలు వ్రోసికొని రాధాత్రీశుఁడుం గన్యయున్ 98

॥ పంచదినములు తమకిచ్చువచ్చినటుల
నిష్టభోజ్యాన్నములచేతఁ దృప్తినంది
బహుమతులనొంది సేనతోఁ బయనమయ్యె
దేవదత్తుఁడు పట్టపుదేవిఁగూడి॥ 99

॥ పదపడి సూర్యనందనునిపాలికి నా శ్రుతకీర్తి చేరి త
త్పదచరుఁడౌసువీరునికి బాగుగనాకథఁజెప్పి దేవతా
పదవికివెంటఁబెట్టుకొని వైశముగాఁజని తద్దివంబునన్
గదలికలేనిసౌఖ్యములఁగాంచిరి దేవతలున్ స్తుతింపఁగన్॥ 100

॥ ఆరయఁ గన్యకాక్రయము హైందవులందఱుఁ గ్లేశమందఁగన్
గారణ, మట్టికార్యమునఁ గల్గుదొసంగులఁ జెప్పనీకృతిన్
గారవముంచి యందఱును గాంచి యథావిధినున్దడుగాక, స
త్కారుణికస్వభావమునఁ దప్పులఁ బ్రోతురుగాక కోవిదుల్॥ 101

ఇట్లు జంధ్యాల వెంకటశివకవులు.